సాక్షి 24|7

వైఎస్ఆర్ జిల్లా

శనివారం 6-1-2018



మున్సిపల్ కార్యాలయం వద్ద చేనేతలతో కలిసి బైఠాయించిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి (ఫైల్)

- 2లో▶

ఎట్టకేలకు చేనేతలకు పింఛన్

- ఫలించిన ఎమ్మెల్యే పోరాటం
- 31 రోజుల పాటు ఆందోళన
- దిగివచ్చిన అధికారులు
- పారని అధికార పార్టీ నేతల పాచిక



లక్కిరెడ్డిపల్లె: సామాజిక తనిఖీలో మాట్లాడుతున్న అధికారులు(ఫైల్)

పావలా కోడికి ముప్పావలా మసాలా!

- ✔ రికవరీ కన్నా నిర్వహణకే ఖర్చు అధికం
- ✔ పారదర్శకత లోపించిన సోషల్ ఆడిట్‌లు
- ✔ పథకంలో ఎక్కువైన ఉదాసీనత
- ✔ పాలకుల ఒత్తిడి..అధికారుల అలసత్వం
- ✔ అక్రమార్కులకు అవకాశంగా మారిన వైనం

ఉపాధిలో రికవ(రీ)



- పదకొండేళ్లుగా ఉపాధి కింద చేసిన ఖర్చు రూ.1,039 కోట్లు
- ఏడాదికి ఒక సోషల్ ఆడిట్ ఖర్చు రూ.1.50 లక్షలు
- 550 సోషల్ ఆడిట్ల ఖర్చు రూ.8.25 కోట్లు
- గుర్తించిన అక్రమాలు రూ.4.86 కోట్లు
- రికవరీ చేసినది రూ.2.35 కోట్లు
- రికవరీ చేయాల్సినది రూ.2.50 కోట్లు
- అవినీతికి పాల్పడిన వారు 5,527 మంది

మరి కొంతమందికి నోటీసులు జారీ

ఉపాధి హామీ పథకం అలసత్వానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. పథకంలో అక్రమాల వెలికితీత కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా తయారైంది. ఇందుకు పక్కన చూపించిన లెక్కలే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. రికవరీ విషయంలోఅధికారులు ఉదాసీన వైఖరి అవలంబించడంతోనే ఈ పరిస్థితికి కారణమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు మేల్కొనక పోతే సోషల్ ఆడిట్‌కు అర్థం లేకుండా పోతుందన్న భావన ప్రజల్లో కల్గుతోంది.

కడప సిటీ:

ఉపాధి హామీ పథకంలో విచిత్ర పరిస్థితి. కనీసం సోషల్ ఆడిట్ ఖర్చుల మేరకైనా రికవరీ ఉందంటే అదీ లేదు. అక్రమార్కుల నుంచి వసూలు చేస్తున్న రికవరీ కంటే సోషల్ ఆడిట్ నిర్వహణ ఖర్చు అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియలో పారదర్శకత లోపించాయన్న విమర్శలు వినవస్తున్నాయి. ఇంత టెక్నాలజీ పెరిగినా అక్రమార్కులు అవినీతి పాల్పడుతూనే ఉన్నారంటే ఎక్కడ లోపాలు ఉన్నాయో క్షేత్ర స్థాయిలో అధికారులు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. పావలా కోడికి ముప్పావలా మసాలా అన్నట్లు తయారవడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

సోషల్ ఆడిట్‌లో బయటపడుతున్న అక్రమాలు

ఉపాధి హామీ పనుల్లో అక్రమాలను అరికట్టేందుకు ప్రతి ఏడాది అధికారులు సోషల్ ఆడిట్ నిర్వహిస్తారు. 209 పనులకు సంబంధించి ఈ

- మిగతా 2లో▶



దేవేంద్రారెడ్డి(ఫైల్)

బాలుడి కిడ్నాప్

- ➔ తీవ్రంగా కొట్టి వదిలేసిన దుండగుడు
- ➔ పోలీసుల అప్రమత్తత.. ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న చిన్నారి

- వివరాలు 3లో▶



గాయపడిన దేవేంద్రారెడ్డి

అగ్నిప్రమాదంలో కాలిపోయిన గుడిసెలు, (ఇన్‌సెట్లో) విలువైన వస్తువులు మిగిలాయేమోనని వెతుకుతున్న మహిళలు



3లో▶



గూడు చెదిరింది.. బూడిదే మిగిలింది

- ✔ బద్వేలు సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు
- ✔ తిండి గింజలు, కట్టుకునే బట్టలూ మిగలని పరిస్థితి
- ✔ ఆదుకోవాలని విన్నవిస్తున్న నిరాశ్రయులు

కుయ్.. కుయ్.. కుయ్ అంటూ రోగులను అత్యవసర సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడే అపర సంజీవనికి ఆపద వచ్చింది. 2005లో నాటి సీఎం వైఎస్సార్ 108 అంబులెన్స్‌లను ప్రవేశ పెట్టారు. నాడు ఈ వ్యవస్థ 'బైరాజు ఫౌండేషన్' ఆధ్వర్యంలో సమర్థవంతంగా నడిచింది. 2009 నుంచి బాధ్యతలు జీవీకే సంస్థకు వచ్చాయి. తాజాగా డిసెంబర్ 13వ తేదీ అర్ధరాత్రి ఈ బాధ్యతలు జీవీకే నుంచి బీవీజీకు మారాయి. ఈ నేపథ్యంలో జీవీకే నుంచి 'మీతో, మాకు ఎలాంటి సంబంధంలేదు' అనేలా సిబ్బందికి సర్కులర్లు వస్తున్నాయి. దీంతో ఏమి జరుగుతుందో తెలియక ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో ఈ 108 వ్యవహారం గాడితప్పింది.

కుయ్యో.. మొర్రో



ఆపదలో 108

- జీవీకే నుంచి అంబులెన్స్‌లు బీవీజీకు బదలాయింపు
- మీకు..మాకు సంబంధంలేదని సిబ్బందికి సర్కులర్‌లు
- గాలిలో ఉద్యోగుల భద్రత
- లక్షలాదిగా పేరుకు పోయిన డీజిల్, మరమ్మతుల బకాయిలు
- పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

కడప రూరల్:

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల 108 వాహనాలు ప్రమాదంలో పడ్డాయి. ఎంతలా అంటే ప్రభుత్వం ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో తెలియని పరిస్థితి నెలకొంది.

ఇబ్బందుల్లో 123 మంది సిబ్బంది...


జిల్లాలో కడప, ప్రొద్దుటూరు డివిజన్లలో రెండు బ్యాకప్ వాహనాలతో కలిపి మొత్తం 30 వాహనాలు ఉన్నాయి. ఇందులో 63 మంది పైలట్లు (డ్రైవర్లు), 58 మంది ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్)లు, ఇద్దరు డివిజన్ స్థాయి ఈఎంటీలు పనిచేస్తున్నారు. డిసెంబర్ 13వ తేదీన అర్ధరాత్రి ఈ వాహనాల బాధ్యతలను ప్రభుత్వం జీవీకే నుంచి బీవీజీ (భారత్ వికాస్ గ్రూప్)కు బదలాయించింది.గడిచిన నాలుగు రోజుల నుంచి జీవీకే సంస్థ నుంచి 'ఇకపై మీకు..మాకు ఎలాంటి సంబంధంలేదు' అనేలా సిబ్బందికి సర్కులర్‌లు

- మిగతా 2లో▶

కుయ్యో.. మొర్రో

▶ మొదటిపేజీ తరువాయి

వస్తున్నాయి. వీటి సారాంశాన్ని గ్రహించిన సిబ్బంది పోస్టల్‌లో వస్తున్న ఆ పత్రాలను తీసుకోవడం లేదు. ఒక వేళ ఆ కవర్‌ను తీసుకుంటే అందులోని అంశాలకు అంగీకారం తెలిపినట్లేనని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా పాత సంస్థ నుంచి నవంబర్‌, డిసెంబర్‌ నెలకు సంబంధించిన వేతనాలతో పాటు పీఎఫ్‌, గ్రాట్యుటీ సర్వీస్‌ సర్టిఫికెట్‌ రావాలి. మొదటి రెండు అంశాలు ఆర్థిక పరమైనవి.. అయితే సర్వీస్‌ సర్టిఫికెట్‌ అనేది సీనియారిటీకి సంబంధించింది. ఈ సమస్యలను పాత సంస్థ పరిష్కరించాల్సి ఉంది. అయితే దీనిపై ఇంతవరకు ఎవరూ హామీ ఇవ్వడంలేదు. దీంతో కొత్త సంస్థలో తాము పనిచేసినప్పటికీ సర్వీసు మొదటి నుంచి ప్రారంభమైనట్లే కదా..? అని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు అధికారికంగా ఎలాంటి ఉద్యోగ భద్రత ఇవ్వకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.రెండు వాహనాలకు సగటున ఐదుగురు టెక్నీషియన్స్‌,ఐదుగురు పైలెట్లు షిఫ్టుల ప్రకారం విధులు చేపడతారు. ఒక వాహనానికి ఒక రోజుకు (24 గంటల్లో) దాదాపు 15 కేసులు వస్తాయి.ఆప్రకారం డ్రైవర్‌ (పైలెట్‌)కు ఒక నెలకు రూ 10 వేలు, టెక్నీషియన్‌కు రూ 12 నుంచి 13 వేలు రావాలి. పొరుగున ఉన్న తెలంగాణా ప్రభుత్వం అక్కడి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఒకరికి రూ 4 వేలకు పైగా వేతనాలను పెంచింది.



జీవీకే సంస్థ నుంచి సిబ్బందికి వచ్చిన సర్క్యులర్‌

వేధిస్తున్న నిధుల కొరత...

ఒక వాహనానికి నెలకు డీజిల్‌; మరమ్మతులు, సిబ్బంది వేతనాలకు కలిపి రూ 1.10 లక్షలు రావాలి. కాగా గడిచిన ఆగస్టు నుంచి ప్రభుత్వం బడ్జెట్‌ను కేటాయించలేదు. జిల్లాలో మొత్తం 30 వాహనాలు ఉన్నాయి. అందులో నిధుల కొరత కారణంగా మరమత్తులకు గురై ఆగిపోయాయి. కాగా వీటికి డీజిల్‌ను ఆయా పెట్రోల్‌ బంకు డీలర్ల వద్ద పట్టించుకుంటారు, ఆ మేరకు ఒక వాహనానికి ఉన్న ట్యాంకులో 70 లీటర్లు పడుతుంది. ఆ ప్రకారం ఆ వాహనం 350 కిలో మీటర్లు తిరిగిన తరువాత మళ్లీ డీజిల్‌ను పట్టించుకుంటారు. అందుకు నిబంధనల ప్రకారం డీలర్లకు బిల్లులు చెల్లించాలి.జిల్లా వ్యాప్తంగా ఉన్న 10 పెట్రోల్‌ బంకుల్లో వాహనాలకు డీజిల్‌ పట్టిస్తున్నారు. ఒక పెట్రల్‌ బంకుకు రూ. 1.50 నుంచి 4.50 లక్షలు, మరమ్మతులకు దాదాపు రూ 2.50 లక్షలకు పైగా బకాయిలు చెల్లించాలి. సంస్థ మారడంతో సిబ్బందికి బకాయిల సమస్య జఠిలంగా మారింది. పెట్రోల్‌ బంకుల యజమానులు మాత్రం 'మిమ్మల్ని చూసే డీజిల్‌ పట్టాం..మీరే కట్టండి' అని ఒత్తిడి చేస్తున్నారు. కొన్ని వాహనాలకు ఎమర్జెన్సీ మందులకు కూడా కొరత ఉంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో '108 కాల్‌ సెంటర్‌' కూడా సక్రమంగా పనిచేయడంలేదని సమాచారం. ఈ విషయమై బీవీజీ సంస్థ జిల్లా మేనేజర్‌ సంతోష్‌ను వివరణకు సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు.


మా పరిస్థితి దయనీయంగా మారింది..



ఈ సంస్థలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నా. ఇప్పుడు ఈ బాధ్యతలను తప్పించారు. 'తల్లిబిడ్డల వాహనం' బాధ్యతలను మాత్రమే అప్పగించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలి. వాహనాల నిర్వహణకు చేసిన బకాయిలను చెల్లించాలి.

– వీర శంకరయ్య, 108 ఈఎంఈ కడప.

ఉద్యోగ భద్రత కల్పించాలి...



సంస్థ మారడంతో సిబ్బంది పరిస్థితి దయనీయంగా మారింది. మొదటి నుంచి ఈ సంస్థలో పనిచేస్తున్నాం. ఇప్పుడు ఉద్యోగ భద్రత కొరవడింది. మాకు రావాల్సిన 'సర్వీస్‌' బకాయిల గురించి ఎవరూ ఏమీ చెప్పడంలేదు. మమ్మల్ని ఆదుకోవాలి. తెలంగాణాలోలా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలి.

– వీరమల్ల సాంబశివయ్య, జిల్లా అధ్యక్షులు 108 ఈఎంటీ అసోషియేషన్‌.

ఉపాధిలో రిక'వర్రీ'

▶ మొదటిపేజీ తరువాయి

ఆడిట్‌ నిర్వహిస్తారు. ఈ సందర్భంలో పనులు చేపట్టకుండానే చేసినట్లు, తక్కువ పనికి ఎక్కువ కొలతలు చూపించడం, కూలీలకు ఇవ్వాల్సిన వేతనాలు దిగమింగడం ఇలా చెప్పుకుంటూ పోతే 209 పనుల్లో జరిగిన అక్రమాలు బయటపెడుతూ సోషల్‌ ఆడిట్లో ఉండడం మనం గమనిస్తూనే ఉన్నాం. ఇటీవల జిల్లాలో ఉపాధి పనులు కోట్లాది రూపాయలు చేశారు. చాలా పనుల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఏసీబీకి, విజిలెన్స్‌ అండ్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌, లోకాయుక్తకు పలువురు ఫిర్యాదులు చేశారు. అయితే చిత్తశుద్ధితో తనిఖీలు చేపడితో తీగలాగితే డొంక కదులుతుంది అన్నట్లుగా అవినీతి అక్రమాలు భారీగా బయటపడే అవకాశముందని పలువురు చర్చించుకోవడం విశేషం.

అవినీతి కన్నా నిర్వహణ వ్యయమే ఎక్కువ

ఉపాధి పనుల్లో వెలికితీసిన అవినీతి భారీగా ఉంది. కాగా ఆడిట్‌ నిర్వహణ వ్యయమే కూడా అధికంగా ఉండడం గమనార్హం. 2006–2017 వరకు 50 మండలాల్లో ఏడాది ఒక సోషల్‌ ఆడిట్‌ చొప్పున మండలానికి 11 సోషల్‌ ఆడిట్ల చొప్పున ఇప్పటివరకు 550 సోషల్‌ ఆడిట్లు జిల్లాలో నిర్వహించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు 209 పనులకు గాను రూ.1,039 కోట్లు పనులు జరిగాయి. అక్రమాలు గుర్తించి రూ.4.86 కోట్లు రికవరీ చేయాలని నిర్ణయించారు. ఇందులో ఇప్పటివరకు రూ.2.35 కోట్లు రికవరీ చేశారు. ఇంకా రూ.2.50 కోట్లు రికవరీ చేయాల్సి ఉంది. ఒక్కొక్క సోషల్‌ ఆడిట్‌కు రూ.1.50 లక్షలు ఖర్చువుతుంది. ఈ లెక్కన 550 సోషల్‌ ఆడిట్‌ ఖర్చు రూ.8.25 కోట్లు అయ్యింది. కానీ రికవరీ సొమ్ము మాత్రం రూ.4.86 కోట్లుగా ఉంది. దాదాపు రికవరీ సొమ్ము కంటే రూ.4 కోట్లు నిర్వహణ ఖర్చయ్యింది. ఇంతదానికి సోషల్‌ ఆడిట్లు నిర్వహించినా ఒక్కటే నిర్వహించకుండా ఉన్నా ఒక్కటేనని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ ఈ ఆడిట్‌ జరపకపోయి ఉన్నా రూ.4 కోట్లు మిగిలి ఉండేవన్న అభిప్రాయం కూడా వ్యక్తమౌతోంది.

రికవరీలో జాప్యం : రికవరీ విషయంలో కూడా అధికారుల అలసత్వంపై పలు విమర్శలు వస్తున్నాయి. నిర్లక్ష్య వైఖరితో పాటు అటు రాజకీయ ఒత్తిళ్ల కూడా తోడైనట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా అధికారపార్టీ నేతలకు చెందిన వ్యక్తులను కాపాడేందుకు అధికారులపై తీవ్ర ఒత్తిళ్లు రావడంతోనే రికవరీలో అధికారులు వెనుకంజ వేస్తున్నారని సమాచారం. 5,527 మంది వివిధ హోదాల్లో ఉన్న వ్యక్తులు అక్రమాలకు పాల్పడినట్లు సోషల్‌ ఆడిట్‌లో తేల్చారు. కానీ రికవరీలో జాప్యం ఆవుతోంది. పనుల్లో అక్రమాలు గుర్తించిన అధికారులు వారిపై చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా కేవలం నోటీసులతోనే కాలయాపన చేస్తున్నారన్న అపవాదు అధికారులపై ఉంది.

అంతా రికవరీ చేస్తాం:

రికవరీ చేయాల్సిన సొమ్ము త్వరలో చేస్తాం. డ్వామా పీడీ హరిహరనాథ్‌ నేతృత్వంలో రికవరీకి శ్రీకారం చుడతాం. ఎవ్వరినీ వదిలే ప్రసక్తి లేదు. ఇప్పటి వరకు రూ.2.35 కోట్లు రికవరీ చేశాం. ఇంకా రూ.2.50 కోట్లు రికవరీ చేయాల్సి ఉంది. ఈ మొత్తాన్ని కూడా త్వరలో రికవరీ చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

విజయప్రసాద్‌, జిల్లా విజిలెన్స్‌ అధికారి, ఉపాధి హామీపథకం

నిలిచిపోయిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌

రాజంపేట: తిరుపతి నుంచి నిజామాబాద్‌ వెళ్లాల్సిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌ రైలును శుక్రవారం రాత్రి హస్తవరం రైల్వేస్టేషన్‌లో అధికారులు నిలిపివేశారు. నందలూరు రైల్వే వంతెన సమీపంలో రైలు పట్టాల మధ్య గేదెను గూడ్స్‌ రైలు ఢీకొట్టింది. ఈనేపథ్యంలో గేదె పట్టాల మధ్యనే ఉండిపోయింది. అదే సమయంలో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌ రావడంతో హస్తవరంలో నిలపాల్సి వచ్చింది. సంఘటనా స్థలానికి ఇంజినీరింగ్‌ అధికారులు వెళ్లి రైలుపట్టాల మధ్య ఇరుక్కుపోయిన గేదెను తొలగించారు. దీంతో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌ రైలు అరగంటకు పైగా ఆలస్యంగా నడిచింది.

ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్‌

సిద్దవటం : మండలంలోని భాకరాపేట సమీపంలో శుక్రవారం ముగ్గురు స్మగ్లర్లను అరెస్ట్‌ చేసి, వారి వద్ద నుంచి 4 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. సిద్దవటం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ అరుణ్‌రెడ్డి శుక్రవారం వివరాలు వెల్లడించారు. తమకు అందిన సమాచారం మేరకు రాజంపేట డీఎస్పీ లక్ష్మీనారాయణ ఆదేశాల ప్రకారం తన తోపాటు సిబ్బంది శుక్రవారం తెల్లవారుజామున భాకరాపేట సమీపంలో ఉన్న బైబిల్‌ మిషన్‌ స్వస్థత శాల వెనుక వైపు వెళ్లామన్నారు. అక్కడ కొందరు గుంపుగా ఉన్నారని పేర్కొన్నారు. తమను చూసి పారిపోతుండటంతో చుట్టుముట్టి పట్టుకొనే ప్రయత్నం చేస్తుండగా.. వారు రాళ్లు విసిరారన్నారు. తాము దాడులు జరిపి వారిలో ముగ్గురిని పట్టుకొన్నామన్నారు. వారి వద్ద నుంచి 4 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన వారిలో మిట్టపల్లె గ్రామానికి చెందిన తిరుపాల్‌, ఒంటిమిట్ట మండలం నరవ కాటిపల్లెకు చెందిన మల్లికార్జున, బుక్కే సుబ్బానాయక్‌ ఉన్నారని చెప్పారు. వారు తమిళనాడుకు చెందిన కూలీలని వివరించారు. వీరిపై కేసు నమోదు చేసి శుక్రవారం సిద్దవటం కోర్టులో హాజరు పరిచామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ చెన్నయ్య, పోలీసులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు చేనేతలకు పింఛన్‌




చేనేతలతో కలసి భిక్షాటన చేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి (ఫైల్‌)

ప్రొద్దుటూరు టౌన్‌ : ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి గాంధీ మార్గం ద్వారానే సమస్యను పరిష్కరించగలిగారు. 31 రోజుల ఆందోళన అనంతరం 77 మంది చేనేతలకు అధికారపార్టీ నేతల చేతుల మీదుగాప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లు ఇప్పించి వారి మన్ననలు పొందారు. ప్రభుత్వం చేనేత ఐడీ కార్డులు కలిగిన వారి నుంచి పింఛన్ల కోసం దరఖాస్తులను గత ఏడాది ఆహ్వానించింది. పట్టణంలోని 13 వార్డుల్లో ఉన్న 436 మంది దరఖాస్తు చేసుకున్నారు. జౌళిశాఖ ఏడీఓ విజయానంద్‌ ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపారు. వీరిలో ఐడీ కార్డులు ఉన్న 77 మందిని పింఛన్లకు అర్హులుగా తేల్చి నవంబర్‌లో మున్సిపాలిటీకి జాబితా పంపింది. డీఆర్‌డీ అధికారుల ఆదేశాల మేరకు 77 మంది వివరాలను జన్మభూమి కమిటీ సభ్యులు ఆయా వార్డుల కౌన్సిలర్ల సంతకాలు చేయించి క్లర్క్‌ మనోహర్‌ ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. అప్పటి కంటే ముందు వచ్చిన వారి వివరాలను కమిషనర్‌కు తెలియజేశారు. ప్రభుత్వం 77 మందికి పింఛన్లు మంజూరు చేసి మొత్తాన్ని మున్సిపల్‌ ఖాతాలో జమ చేసింది. సిబ్బంది రెండు వార్డుల్లో నలుగురు చేనేతలకు పింఛన్‌ డబ్బు పంపిణీ చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్‌ చైర్మన్‌ ఆసం రఘురామిరెడ్డి తన సంతకం లేకుండా ఎలా పింఛన్లు ఆన్‌లైన్‌లో పొందుపరిచారంటూ క్లర్క్‌ మనోహర్‌పై ఫిర్యాదు చేసి సస్పెండ్‌ చేయించారు. అనంతరం డీఆర్‌డీఏ అధికారులకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి పింఛన్లను నిలిపివేశారు. దీంతో నవంబర్‌ నెల పింఛన్‌ ఆగిపోయింది. డిసెంబర్‌లో సొమ్ము మున్సిపల్‌ ఖాతాలో జమ కావడం, చేనేతలకు పింఛన్‌ ఇవ్వని విషయాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలుసుకుని కమిషనర్‌ను ప్రశ్నించారు. సరైన సమాధానం రాకపోవడంతో చేనేతలతో కలసి ఆందోళన చేపట్టారు.

మున్సిపల్‌ కార్యాలయంలో...

డిసెంబర్‌ 4, 5, 6 తేదీల్లో ఎమ్మెల్యే, చేనేత లబ్ధిదారులు మున్సిపల్‌ కార్యాలయంలో ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి ఆందోళన చేశారు. అధికారులు ఎవ్వరూ స్పందించకపోవడంతో డిసెంబర్‌ 8న ప్రొద్దుటూరుకు వస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు దృష్టికి సమస్యను తీసుకెళతామని ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకటించారు. దీంతో కలెక్టర్‌ బాబురావు నాయుడు స్పందించి రామచంద్రారెడ్డి చేత దీక్ష విరమింపచేయాలని డీఆర్‌డీఏ పీడీని పంపించారు. ఉపరాష్ట్రపతి వెళ్లిన మరుసటి రోజు 9వ తేదీ మున్సిపాలిటీకి చైర్మన్‌ ఫిర్యాదుపై విచారించి పింఛన్‌ పంపిణీ చేస్తామని పీడీ హామీ ఇచ్చారు. అదే రోజు విచారణ చేసిన పీడీ 77 మంది పింఛన్లకు అర్హులని తేల్చి కలెక్టర్‌కు నివేదిక ఇచ్చారు. అయినా వరదరాజులరెడ్డి పింఛన్‌ ఇవ్వొద్దని చెప్పడంతో అధికారులు ఇవ్వలేదు. గత ఏడాది డిసెంబర్‌ 22న పుట్టపర్తి సర్కిల్‌ నుంచి మున్సిపల్‌ కార్యాలయం వరకు ఎమ్మెల్యే శాంతియుత మార్గంలో చేనేతలతో కలసి భిక్షాటన చేశారు. అయినా అధికారులు స్పందించలేదు. దీంతో డిసెంబర్‌ 28వ తేదీ నుంచి మున్సిపల్‌ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేనేతలతో కలసి ఎమ్మెల్యే చేశారు. ఐదో తేదీ ఇవ్వకపోతే ఆరో తేదీ ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ఆరు నెలల పింఛన్‌ ఇస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. 7న అమరావతిలో సీఎం వెళ్లే రహదారిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో జనవరి 4న 77 మంది చేనేతలకు మంత్రి ఆదినారాయణరెడ్డి, పింఛన్లను అడ్డుకున్న వరదరాజులరెడ్డి చేతుల మీదుగా పింఛన్లను ఇప్పించారు. శాంతి మార్గంలో ఎంతటి కష్టమైన సమస్యకైనా పరిష్కారం లభిస్తుందనేది ఈ సంఘటన నిదర్శనంగా నిలుస్తోంది.

వారంతా నిరుపేదలు... పనికి వెళ్తేనే పూట గడిచేది... లేకపోతే పస్తులే... ఎంతో కష్టపడి తల దాచుకోవడానికి గూడు వేసుకున్నారు... రోజు వారి జీవనానికి అవసరమయ్యే వస్తువులను సమకూర్చుకున్నారు... అంతో ఇంతో కూడబెట్టుకున్నారు... ఒక్క సారిగా వారి జీవితాన్ని.. అగ్ని ప్రమాదం బుగ్గిపాలు చేసింది... గుడిసెలు కాలిపోయాయి... అందులో ఉన్న కొద్దిపాటి సామగ్రి బూడిదైంది... కట్టుబట్టలతో మిగిలారు... పుస్తకాలు కాలిపోవడంతో తాము బడికెలా వెళ్లాలని పిల్లలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... ఇది బద్వేలు సమీపంలోని బాధితుల పరి(దు)స్థితి.





గూడు చెదిరింది..
బూడిదె మిగిలింది

గుడిసెలు కాలిపోవడంతో దీనస్థితిలో కూర్చొని ఉన్న బాధితులు (ఇన్‌సెట్) మంటల్లో కాలి చనిపోయిన సర్పం

బద్వేలు/బద్వేలు అర్బన్ :

బద్వేలు సమీపంలోని నెల్లూరు రోడ్డులో గురుకుల పాఠశాల వెనుక ప్రాంతంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయారు. అక్కడ దాదాపు 3,200 మంది ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగించేవారు. గురువారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో మొత్తం 2 వేల గుడిసెలు కాలిపోయాయి. దాదాపు ఆరు వేల మంది నిరాశ్రయులుగా మిగిలారు. రూ.60 లక్షల పైనే ఆస్తి నష్టం సంభవించింది. ఈ ప్రమాదం జరగడానికి గల కారణం స్థానికులు తెలిపిన ప్రకారం ఇలా ఉంది. ఒక గుడిసెలో వంట చేస్తుండగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. గాలితో ఇవి చాలా స్వల్ప సమయంలో మిగతా గుడిసెలకు వ్యాపించాయి. ఆ గుడిసెలన్నింటినీ కేవలం ఎండుకర్రలు, బోద, ప్లాస్టిక్‌తో నిర్మించారు. దీంతో మంటలు అదుపులోకి రాలేదు. మంటలు నలుదిశలా వ్యాపించడంతో అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తీసుకువచ్చేందుకు వీలు లేని పరిస్థితి ఏర్పడింది. ఒక గుడిసె నుంచి మరో గుడిసెకు ఇలా... రెండు గంట వ్యవధిలో రెండు వేల గుడిసెలు పూర్తిగా కాలిపోయాయి. తెల్లవారే సరికి బూడిద మాత్రమే మిగిలింది.

అధిక శాతం దినసరి కూలీలే:

బాధితులలో చాలా మంది దినసరి కూలీలే. కూలికెళితే గానీ పూట గడవని పరిస్థితి. మున్సిపల్ కూలీలు, హమాలీలు, బేల్దారులు, మెకానిక్ షెడ్డులలోని దినసరి కూలీలు.. ఇలా ప్రతి ఒక్కరూ రోజూ పనికి వెళ్లి జీవనం సాగించే వారే. ఈ స్థలం మంజూరు చేయాలని కోరుతూ.. వీరంతా ఇక్కడే నివాసం ఉంటున్నారు. ప్రస్తుత ప్రమాదంలో సర్వస్వం కోల్పోయారు. కట్టుబట్టతో మిగిలారు. అధిక శాతం మందిది ఇదే పరిస్థితి.

ఏమీ మిగల్లే..

ప్రమాదంలో అగ్ని కీలలు చుట్టుపక్కల ఒక్కసారిగా వ్యాపించాయి. గాలులతో అవి తీవ్రమయ్యాయి. ఉన్నవి చిన్నపాటి గది ఉన్న గుడిసెలే. చాలా మంది సామగ్రిని అదే గుడిసెలలో ఉంచుకుని జీవనం సాగిస్తున్నారు. అగ్ని ప్రమాదం విషయం తెలుసుకునేలోపే ప్లాస్టిక్ పట్టలు, బోదతో మంటలు చుట్టుముట్టాయి. దీంతో ఒక్కరూ కూడా తమ సామగ్రిని బయటకు తెచ్చుకునే అవకాశం లేకపోయింది. సిలిండర్లు పేలే ప్రమాదం ఉండటంతో.. బాధితులు తమ గుడిసెల వద్దకు వెళ్లేందుకు సాహసం చేయలేదు. ప్రమాదంలో నాలుగు సిలిండర్లు సైతం పేలిపోయాయి.


రూ.50 వేలు నష్టపోయా



ప్రమాదంలో రూ.50 వేలు పైనే నష్టపోయా. కూలీ పనికెళ్లి పైసా పైసా కూడబెట్టి సామగ్రిని సమకూర్చుకోగా.. కేవలం నిమిషాల వ్యవధిలో అన్ని కోల్పోయా. పెట్టెలో ఉన్న బంగారం, నగదు, టీవీ, ఇతర సామగ్రి ఇలా అన్ని బూడిదగా మారాయి.

– సరోజ, బాధితురాలు

స్థలం కోసమే అగచాట్లు



ఇక్కడ స్థలమిస్తారనే ఉద్దేశంతో గుడిసె వేసుకుని ఉంటున్నాం. చలితో నెల కిందట అనారోగ్యం బారిన పడి మా తల్లి కూడా మరణించింది. ఇదే ప్రాంతంలో గత మూడు నెలల కాలంలో ముగ్గురు వృద్ధులు చలితో చనిపోయారు. స్థలం వస్తుందని ఇక్కడే ఉంటే.. సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలాం.

– సుబ్బరాయుడు, బాధితుడు

అంతా కాలిపోయింది



నా భర్త కూలి పనులు చేయగా వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తాం. పెళ్లైన మూడేళ్లలో ఇంట్లోకి అవసరమైన సామగ్రి సమకూర్చుకున్నాం. కాని ప్రస్తుత ప్రమాదంతో కేవలం ఒంటిమీది బట్టలే మిగిలాయి. ఒక వంటపాత్ర గానీ, సామగ్రి కానీ మిగలలేదు.

– శ్రీవాణి, బాధితురాలు



పేలిన గ్యాస్ సిలిండర్

నుసిగా మారిన పుస్తకాలు, గుర్తింపు కార్డులు

ప్రభుత్వ స్థలంలో నివాసముంటున్న తమకు అధికారులు స్థలం కేటాయించాలనే ఉద్దేశంతో.. చాలా మంది అక్కడే ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు తెచ్చుకుని ఉంటున్నారు. ప్రమాదంలో వీరంతా వాటితోపాటు తాము పని చేసే సంస్థలలో ఇచ్చిన గుర్తింపుకార్డులను పోగొట్టుకున్నారు. ప్రస్తుతం వీటితో ఏదైనా అవసరం పడితే తమ పరిస్థితి ఏమిటని బాధితులు వాపోతున్నారు. గుడిసెలలో నివాసముంటున్న వారి పిల్లలు దాదాపు 200 మంది చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యపురం, మార్తోమ నగర్, గౌరీశంకర్ నగర్ పాఠశాలలో చదువుకుంటున్నారు. ప్రమాదంలో వీరంతా తమ దుస్తులతో పాటు పుస్తకాలు, బ్యాగులను పోగొట్టుకున్నారు. తాము పాఠశాలకు వెళ్లాలంటే ఎలా అని వారు వాపోతున్నారు.

బాలుడి కిడ్నాప్







బాలుడిని స్కానింగ్‌కు తరలిస్తున్న తండ్రి, మీడియాతో మాట్లాడుతున్న డీఎస్పీ, చికిత్సపొందుతున్న విద్యార్థి

కడప కార్పొరేషన్: కడప నగరం హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన దేవేంద్రారెడ్డి(4) అనే ఎల్‌కేజీ విద్యార్థి శుక్రవారం సాయంత్రం కిడ్నాప్ అయ్యాడు. ఈ వార్త నగరంలో కలకలం రేపింది. డీఎస్పీ మాసూం బాషా కథనం ప్రకారం.. హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన పవన్‌కుమార్‌రెడ్డి ఇంట్లోనే ల్యామినస్ బ్యాటరీల షాపు నిర్వహిస్తున్నాడు. గుత్తికి చెందిన వినోద్ ఆ షాపులో గుమస్తాగా పని చేస్తున్నాడు. రాత్రి 8 గంటల సమయంలో వినోద్.. యజమాని కుమారుడు దేవేంద్రారెడ్డిని కిడ్నాప్‌నకు పాల్పడ్డారు. ఆ బాలుడిని మోటార్‌సైకిల్‌పై ఎక్కించుకుని రిమ్స్ వైపు తీసుకెళ్లారు. వేరే నంబర్‌తో పవన్‌కుమార్‌రెడ్డికి ఫోన్ చేసి.. గొంతు మార్చి మాట్లాడుతూ రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. బాలుడి తండ్రి వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు అప్రమత్తమయ్యారు. పవన్‌కుమార్‌రెడ్డికి వచ్చిన ఫోన్ నంబర్ సిగ్నల్స్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దొరికిపోతాననే భయంతో వినోద్.. బాలుడిని రిమ్స్ రోడ్డులోని బోరుగుల ఫ్యాక్టరీ సమీపంలో బండకేసి బాదారు. దీంతో పిల్లవాడు అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో.. అక్కడే వదిలేశాడు. తర్వాత ఏమీ తెలియనట్లు షాపునకు వచ్చేశాడు. అయితే వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం రాత్రి నగరంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. రాజీవ్ పార్కు సమీపంలోని బాలుడి ఇంటి వద్ద విచారణ చేపట్టారు. దుకాణంలో పని చేసే వారి గురించి ఆరా తీసే సమయంలో.. వినోద్ ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో అదుపులోకి తీసుకున్నారు. అతన్ని పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి విచారణ చేయగా.. బాలుడిని చంపినట్లు తెలిపారు. అయితే తండ్రి పవన్‌కుమార్‌రెడ్డి తమ బిడ్డ మృతదేహాన్నైనా చూస్తామని అడగ్గా.. బొరుగుల ఫ్యాక్టరీ వద్ద పడవేశామని చెప్పాడు. అక్కడికి వెళ్లి చూడగా బాలుడు కదలాడుతూ ఉండటంతో వెంటనే నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. బాలుడు పరిస్థితి పర్వాలేదని, అపాయమేమీ లేదని వైద్యులు తెలిపారు. తలకు మాత్రం పెద్ద గాయమైనట్లు సమాచారం. కిడ్నాప్‌నకు గురైన విద్యార్థి దొరకడంతో తల్లిదండ్రులు కుదుట పడ్డారు. తమ వద్ద పని చేసే వారే ఇలా దుర్మార్గంగా వ్యవహరిస్తారని అనుకోలేదని వారు వాపోతున్నారు.

గాయపడిన ఎంటెక్ విద్యార్థి మృతి

ముద్దనూరు : అనంతపురంలోని ఇన్‌టెల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంటెక్ చదువుతున్న రాయపాటి సుబ్రహ్మణ్యం (24) గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఆయన చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఎస్ఐ నరసింహారెడ్డి సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురానికి చెందిన సుబ్రహ్మణ్యం తన స్నేహితుడు సురేంద్రతో కలసి స్టడీ మెటీరియల్ కోసం గురువారం కడపలోని స్నేహితుని వద్దకు వచ్చాడు. మెటీరియల్ తీసుకుని అదే రోజు రాత్రి ద్విచక్ర వాహనంపై అనంతపురానికి తిరుగు ప్రయాణమయ్యారు. మండలంలోని కోడిగాండ్లపల్లె సమీపానికి రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో సుబ్రహ్మణ్యం తీవ్రంగా గాయపడగా, సురేంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని వెంటనే 108 వాహనంలో అనంతపురంలోని ఆసుపత్రికి తరలించారు. సుబ్రహ్మణ్యం చికిత్స పొందుతున్నా పరిస్థితి విషమించడంతో మరణించాడు.


ప్రభుత్వం బాధ్యత వహించాలి

బద్వేలు అర్బన్ : బద్వేలు సమీపంలోని నెల్లూరు రోడ్డు పక్కన సర్వే నంబర్ 811 స్థలంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అన్నారు. సంఘటన స్థలాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. తొలుత భూ పోరాట కమిటీ నాయకులు, బాధితులతో మాట్లాడి ప్రమాదం జరగడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పేదలు ఏడాది కాలంగా వేసుకున్న గుడిసెలకు రెవెన్యూ అధికారులు పట్టాలు వెంటనే ఇచ్చి ఉండుంటే ఇవ్వకుండా.. కాలయాపన చేశారని విమర్శించారు. పట్టాలు ఇచ్చి పక్కా ఇళ్లు మంజూరు చేసి ఉంటే వారు నిర్మించుకునే వారని పేర్కొన్నారు.

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

ఆధార్‌తో ఫోన్‌ నంబరు లింక్‌ ఇలా..

బద్వేలు: కేంద్ర ప్రభుత్వం అన్ని పథకాలకు ఆధార్‌ను అనుసంధానం చేయాలని పేర్కొంటున్న విషయం తెలిసిందే. . ఇదే పంథాలో మొబైల్‌ నంబరును కూడా లింక్‌ చేసుకోక తప్పనిసరి పరిస్థితులు నెలకొన్నాయి. మొబైల్‌ నెంబరును ఆధార్‌తో లింక్‌ చేసుకోవడం వల్ల పలు ప్రయోజనాలు సైతం ఉన్నాయి. ఇన్‌కమ్‌టాక్స్‌ రిటర్నులను ఆధార్‌ నెంబరు ద్వారా వెరిఫికేషన్‌ చూసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో ఆధార్‌కార్డును అప్‌డేట్‌ చేసుకోవడం వంటి ప్రయోజనాలు పొందవచ్చు. డిసెండరు 31లోపు ఉన్న ఆధార్‌ లింక్‌ గడువును కేంద్ర ప్రభుత్వం మార్చి 31 వరకు పెంచింది.



అనుసంధానం ఇలా...:

- ఏ నెట్‌ వర్క్‌ వినియోగదారుడు అయినా ముందుగా తమ మొబైల్‌ నుంచి 14546 నెంబరును డయల్‌ చేయాలి.
- వెంటనే మీరు ఇండియాకు చెందిన వారా... ఎన్‌ఆర్‌ఐ కస్టమరా అని అడుగుతుంది. అందులో ఏదైనా దాన్ని ఎంపిక చేసుకోవాలి.
- అనంతరం ఒకటిని ఎంచుకోవాలి. ఆధార్‌ నెంబరును ఎంటరు చేసిన తరువాత మళ్లీ ఒకటిని నొక్కాలి.
- ఈ క్రమంలో మొబైల్‌ నెంబరుకు ఒన్‌ టైం పాస్‌వర్డు (ఓటీపీ) వస్తుంది. దీన్ని ఎంటరు చేసిన తరువాత ఆధార్‌ నెంబరులోని చివరి నాలుగు అంకెలు కనిపిస్తాయి. అవి కరెక్టు అయితే ఒకటి నొక్కి ధ్రువీకరించాలి. 48 గంటల తరువాత ఈ ప్రక్రియ పూర్తవుతుంది.

బ్యాటింగ్‌లో 'ముని' మెరుపులు

సిరోడా జట్టుపై కడప మాస్టర్స్‌ విజయం

కడప స్పోర్ట్స్‌ : గోవా రాష్ట్రంలోని వాస్కోడిగామా క్రికెట్‌ మైదానంలో నిర్వహిస్తున్న వాస్కో వెటరన్‌ క్రికెట్‌ టోర్నమెంట్‌లో కడప మాస్టర్స్‌ జట్టుకు వరుసగా రెండో విజయం లభించింది. శుక్రవారం గోవాకు చెందిన సిరోడా వెటరన్‌ జట్టుతో తలపడిన కడప జట్టు 18 ఓవర్లలో 190 పరుగుల భారీస్కోరు సాధించింది. జట్టులోని మునికుమార్‌రెడ్డి 60, రమేష్‌ 50, శ్రీకాంత్‌రెడ్డి 35, వేణుగోపాల్‌ 35 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సిరోడా జట్టు 18 ఓవర్లలో 150 పరుగులు చేసింది. కడప జట్టు కెప్టెన్‌ భరత్‌రెడ్డి 3 వికెట్లు, శ్రీధర్‌ 3 వికెట్లు, రమేష్‌ 1 వికెట్‌ తీసి ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. దీంతో కడప జట్టు 40 పరుగుల ఆధిక్యంతో విజయం సొంతం చేసుకుంది. 60 పరుగులు చేసిన మునికుమార్‌రెడ్డికి మ్యాన్‌ ఆఫ్‌ ది మ్యాచ్‌ లభించింది.



బ్యాటింగ్‌లో రాణించిన మునికుమార్‌రెడ్డి, రమేష్‌

జాబ్‌మేళాలో 30 మంది ఎంపిక

కడప కోటిరెడ్డి సర్కిల్‌ : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఈజీఎం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఇంటర్వ్యూలలో 30 మంది ఎంపికైనట్లు జాబ్స్‌ ఏపీఎం మాధవి తెలిపారు. శ్రీ సిటీలోని రైజింగ్‌స్టార్స్‌ మొబైల్‌లో జరిగిన ఇంటర్వ్యూలకు 53 మంది మహిళలు హాజరు కాగా, వారిలో అర్హత, అనుభవాన్ని బట్టి 30 మంది ఎంపికయ్యారని తెలిపారు.

వినూత్న ఫర్టిలైజర్స్‌ కంపెనీకి 30 మంది ఎంపిక

జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో వినూత్న ఫర్టిలైజర్స్‌ కంపెనీలో వివిధ ఉద్యోగాల భర్తీకి జరిగిన ఇంటర్వ్యూలలో 30 మంది ఎంపికైనట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు 50 మంది హాజరు కాగా, వారిలో అర్హతలను బట్టి 30 మందిని ఎంపిక చేశామన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఆయా మండలాల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు.

సంక్రాంతికి 134 ప్రత్యేక బస్సులు

కడప అర్బన్‌ : ఏపీఎస్‌ ఆర్టీసీ వారు కడప రీజనల్‌ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఆర్‌ఎం చెంగల్‌ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో బస్సు సర్వీసు వివరాలను తెలియజేశారు. ఈనెల 10, 12 తేదీల్లో బెంగుళూరు, విజయవాడ, చెన్నై, హైదరాబాద్‌ల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆన్‌లైన్‌ రిజర్వేషన్‌ ద్వారా ఇప్పటికే ప్రయాణికులు రిజర్వేషన్‌ చేయించుకున్నారన్నారు. ఏవైనా సమస్యలుంటే ఆయా విచారణ కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. రెగ్యులర్‌గా నడిపే బస్సు సర్వీస్‌లను అలాగే నడుపుతున్నామన్నారు. ప్రత్యేక బస్సు సర్వీస్‌లలో మాత్రమే ఒకటిన్నర ఛార్జీని వసూలు చేస్తున్నామన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు– ఖాళీ లేవు
రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ–ఖాళీ లేవు
వసంతోత్సవం– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–ఖాళీ లేవు

జిల్లా సైనిక సంక్షేమశాఖ సీనియర్‌ అసిస్టెంట్‌కు పదోన్నతి

వైవీయూ : కడప నగరంలోని జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో సీనియర్‌ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బి. కృష్ణ పదోన్నతిపై ఒంగోలుకు బదిలీ అయ్యారు. 2017 మే నుంచి ఇప్పటి వరకు ఈయన పనిచేస్తూ మాజీ సైనికుల అభిమానాన్ని చూరగొన్నారు. కాగా సూపరింటెండెంట్‌గా పదోన్నతి కల్పిస్తూ ఒంగోలుకు బదిలీ చేశారు.

గిరిజన గురుకుల పాఠశాలలో స్పెల్‌-బీ పోటీలు

రాయచోటిఅర్బన్‌: పట్టణంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం స్పెల్‌–బీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాలోని 8 గురుకుల పాఠశాలలకు చెందిన 3నుంచి 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో రాయచోటి,పులివెందుల, మైదుకూరు గురుకుల పాఠశాలల విద్యార్థులు ప్రతిభ ను కనపరచి విజేతలుగా నిలిచారు. ఇక్కడ విజేతలైన విద్యార్థులు ఈనెల 31న కాళహస్తిలో నిర్వహించే జోనల్‌స్థాయి స్పెల్‌–బి పోటీలకు హాజరవుతారని పాఠశాల ప్రిన్సిపల్‌ బాలాజీ తెలిపారు.

7న గౌడ కులస్తుల వివాహ పరిచయాలు

కడప కల్చరల్‌ : జిల్లా గౌడ (ఈడిగ) సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించనున్నామని సంస్థ అధ్యక్షుడు కె.రామనరసింహులుగౌడ్‌, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణగౌడ్‌ ఒక ప్రకటనలో తెలిపారు. కడప నగరంలోని మద్రాసు రోడ్డులోగల శ్రీ రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో తొలుత సంఘం క్యాలెండర్‌ ఆవిష్కరణ చేసి అనంతరం వివాహ పరిచయాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యులు తాతా జయప్రకాశ్‌నారాయణ, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల అధ్యక్షులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రామకోటిరెడ్డి

సాక్షి, అమరావతి: జిల్లా గ్రంథాలయ సంస్థ పాలక వర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ ఈ ఉత్తర్వులు ఇచ్చింది. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా జి.రామకోటిరెడ్డితో పాటు సభ్యులుగా ఊరగాయల రామబసిరెడ్డి, సయ్యద్‌ హమీద్‌ బుఖారీ, గంగరాజు వెంకటేశ్వర, రామిరెడ్డి నరసింహారెడ్డి, జింకా సుబ్రహ్మణ్యలను నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్‌ నుంచి పశ్చిమబెంగాల్‌ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్‌, నికోబార్‌ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్‌, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

వైఎస్‌ఆర్‌ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

31.1°/15.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్‌	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్‌	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్‌	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్‌	29.4/13.3
నిజామాబాద్‌	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్‌	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్‌	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్‌ బులెటిన్‌

ఉ.06.30 గుడ్‌ మార్నింగ్‌
ఉ.07.30 కేఎస్‌ఆర్‌ లైవ్‌ షో
ఉ.08.00 న్యూస్‌ ఫీచర్‌
ఉ.08.30 రీజనల్‌ న్యూస్‌
ఉ.09.30 మ్యాగజీన్‌ స్టోరీ
ఉ.10.30 న్యూస్‌ ఫీచర్‌
ఉ.11.30 పొలిటికల్‌ కారిడార్‌
మ.12.00 మూవీ మ్యాటర్స్‌
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్‌ న్యూస్‌
సా.05.30 ఉర్దూ న్యూస్‌
సా.06.00 రీజనల్‌ న్యూస్‌
రా.08.00 సాక్షి న్యూస్‌
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్‌ 360
రా.09.30 జ్యాక్‌ బాక్స్‌
రా.10.30 మూవీ మ్యాటర్స్‌

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్‌
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం




మూవీస్‌ నౌ
ఉ.10.20 శాన్‌ ఆండ్రియాస్‌
మ.12.35 క్యాసినో రాయల్‌
మ.03.30 ద యాక్సిడెంటల్‌ స్పై
సా.05.15 ఎపిక్‌ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్‌ హీరోస్‌
ఉ.10.41 కొల్లాటరల్‌ బ్యూటీ
మ.12.27 ద డార్క్‌ నైట్‌ రైజెస్‌
సా.05.16 పుస్‌ ఇన్‌ బూట్స్‌
రా.09.00 ద కంజ్యూరింగ్‌



స్టార్‌ మూవీస్‌
ఉ.06.08 హోటల్‌ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్‌ డే ఔట్‌
మ.01.52 డాక్టర్‌ స్ట్రేంజ్‌
సా.04.11 చైనీస్‌ జోడియాక్‌
రా.09.00 థోర్‌ 2: ద డార్క్‌ వరల్డ్‌




మా మూవీస్‌
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్‌
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్‌ పర్‌
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్‌ పవర్‌ కా

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
కడప అర్బన్- దుర్గాప్రసాద్ : 98496 52908 అగ్రికల్చర్- ప్రభాకర్‌రెడ్డి : 97053 47653, సెవెన్ రోడ్స్- ఫణి : 91775 86087, కార్పొరేషన్- కిశోర్ : 98666 38987, కల్చరల్- పవన్ : 98855 06765, స్పోర్ట్స్- నాగరాజు: 9059851188, రూరల్- విశ్వప్రసాద్: 9705347649, ఎడ్యుకేషన్ - యల్లారెడ్డి : 8008003074 కోటిరెడ్డి సర్కిల్-జయరాజ్:9010278698, వైఎస్‌ఆర్ సర్కిల్- కొండయ్య : 9866930982, కడప సిటీ- రామ్మోహన్‌రెడ్డి : 7013547221






వెలుగును నేను..


మిట్టమధ్యాహ్నం నడినెత్తిన మండే భానుడిని నేనే..
సాయం సంధ్య వేళ రేడియో టవర్‌కు నుదుట బొట్టునూ నేనే..

ఎర్రగా మండినా..
లేత గులాబీరంగులో మెరిసినా..
ఏ రంగులో ఉన్నా
కాంతులు ప్రసరిస్తాను..
సమస్త జగతికి
వెలుగులు ప్రసాదిస్తాను..

కడప నగర శివార్లలోని రేడియో స్టేషన్ వద్ద శుక్రవారం సంధ్యా సమయంలో వివిధ రంగుల్లో సూరీడు కనువిందు చేశాడు.

-ఫొటోలు: మహమ్మద్ రఫీ





విద్యార్థులు ఐకమత్యంగా ఉండాలి

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్



ట్రంకు పెట్టెలను అందజేస్తున్న జిల్లా జడ్జి, స్నేహం ఫౌండేషన్ సభ్యులు

కడప కోటిరెడ్డిసర్కిల్: విద్యార్థులు విద్యార్థి దశనుంచే ఐకమత్యంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆకులవీధిలోని జేఎస్‌ఓఎస్ ఆర్గనైజేషన్‌లో స్నేహం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యురాలు విజయ జ్ఞాపకార్థంగా ట్రంకు పెట్టెలు, ప్లేట్లు, స్పోర్ట్స్ డ్రస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ఇలా ముందుకు వచ్చి అనాథ పిల్లలకు సామగ్రిని అందజేయడం సంతోషదాయకమన్నారు. రైడ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ శేఖర్, జేఎస్‌ఓఎస్ ఆర్గనైజర్ శివారెడ్డి, సట్టి ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్‌భారవి తదితరులు మాట్లాడారు. స్నేహం ఫౌండేషన్ సభ్యులు రహమతున్నీసా, ప్రసన్న, సునీత, విజయ, బాలసదన్ మేనేజర్ వాణి పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు అకౌంట్లలోనే వేయాలి

– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి యూయూ ప్రసాద్

లీగల్ (కడప అర్బన్): ఏ సంస్థలో పని చేసే కార్మికులకైనా ఆయా సంస్థల యజమానులు వేతనాలను వారి అకౌంట్లలోనే వేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి యూయూ ప్రసాద్ అన్నారు. శుక్రవారం హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కడపలోని లహరి ఫ్లైయాష్ ఇటుకల బట్టీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పని చేస్తున్న ఏడుగురు కార్మికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికుల వేతనాలను వారి ఖాతాలల్లో వేయాలని యజమానికి ఆదేశించారు. ఈపీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలను కల్పించాలన్నారు. నిర్ణీత పని వేళలల్లోనే పని చేయాలన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 గురించి ఆయన వారికి వివరించారు.

సమష్టిగా పని చేయాలి

పోలీసు సంక్షేమ సంఘం నేతలతో అదనపు ఎస్పీ

కడప అర్బన్: జిల్లా అదనపు ఎస్పీ (ఆపరేషన్స్)గా విధుల్లో చేరిన అద్నాన్ నయీం అస్మిని శుక్రవారం జిల్లా పోలీసు అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అగ్రహారం శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాభివందనలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) మాట్లాడుతూ అందరూ సమిష్టిగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామస్వామిరాజు, కార్యదర్శి, తాలూకా ఎస్‌ఐ ఎన్. రాజరాజేశ్వర రెడ్డి, కోశాధికారి నారాయణ రాజు, సభ్యులు బాలాజీ, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.



అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) ఏఎన్ అస్మికి శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీస్ అసోసియేషన్ నాయకులు

ఉక్కుపై విన్నపాలు

జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఫీజుబులిటీ కమిటీ జిల్లాకు వచ్చింది. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో పార్టీలతో సమావేశం నిర్వహించి నేతల అభిప్రాయాలు స్వీకరించింది.



ఫీజుబులిటీ కమిటీనుద్దేశించి ప్రసంగిస్తున్న సీపీఎం నేత నారాయణ



ఫీజుబులిటీ కమిటీకి జ్ఞాపిక అందజేస్తున్న మంత్రి ఆది, కలెక్టర్



వినతిపత్రం ఇస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి

ప్రపంచశాంతి కోసం ప్రార్థనలు

కడప కల్చరల్: కడప నగరంలోని బుడగజంగం కాలనీలోగల న్యూ నేటివ్ కృపా చర్చిలో శుక్రవారం పాస్టర్ మహేష్, సిస్టర్ శాంతమ్మ విశ్వశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇంటింటి సువార్త ప్రతినిధి క్రిస్టపాల్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి రెవరెండ్ శ్యామూల్‌బాబు, విజయశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రజలంతా ఐకమత్యంగా, ఆత్మీయంగా ఉండాలని ప్రార్థించారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు విశ్వాసులు, చర్చి ప్రతినిధులు రవితేజ, సాల్మన్, లూదియా, రాజేశ్వరమ్మ, శాంతిరాజు, ఉదయ్, రాజమ్మ, లీలావతి, రోజా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ జిల్లా | శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

నేడు సౌమ్యనాథస్వామి దేవాలయం మూత

నందలూరు: జిల్లాలో ప్రసిద్ధిచెందిన అతిపురాతనమైన సౌమ్యనాథ స్వామి దేవాలయాన్ని శనివారం మూసివేయటం జరుగుతుందని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పల్లె సుబ్రమణ్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సౌమ్యనాథస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కొండపల్లి సుబ్బరాయుడు మృతి చెందాడని, దేవాలయ మాడవీధుల్లో ఆయన నివాసం ఉండటం వల్ల మూసివే యనున్నట్లు తెలిపారు. ఆయన దహన సంస్కారాల తర్వాత దేవాల యాన్ని శుద్ధి చేసి తిరిగి ఆలయాన్ని తెరచనున్నట్లు పేర్కొన్నారు.

స్టీల్ ప్లాంట్‌కు స్థలాన్ని పరిశీలించిన సెంట్రల్ టీం



స్థలాన్ని పరిశీలిస్తున్న సెంట్రల్ టీం బృందం

మైలవరం: మండల పరిధిలోని ఎం. కంబాలదిన్నె పంచాయతీలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని శుక్రవారం సెంట్రల్ టీం అధికారులు పరిశీలించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఢిల్లీ నుంచి వచ్చిన సెంట్రల్ టీం బృందం ఎం కంబాలదిన్నెలో ఉన్న 402 సర్వే నంబర్‌లో 3115 ఎకరాలను, వాటి పరిసరాలను పరిశీలించింది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మీకాన్ సంస్థ సిద్ధంగా ఉండడంతో టీం బృందానికి జమ్మలమడుగు ఆర్‌డీఓ నాగన్న, మైలవరం తహ సీల్దార్ మొహిద్దీన్, సర్వేయర్‌లు మ్యాప్ ద్వారా స్థల పరిసరాలను చూపించారు. విద్యుత్, రైల్వే, నీరు తదితర వాటి గురించి బృందం అధికారులను అడిగి తెలుసుకొన్నారు. తాము పరిశీలిం చిన వాటి గురించి కలెక్టర్‌తో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మైన్స్ అండ్ జియాలజీ జేడీ నాగరాజు, ఏడీ చంద్ర మౌళి, ఏపీఐఐసీ, డీఐసీ ఏడీ శ్రీనివాస్ యాదవ్, జెడ్‌ఎం జయలక్ష్మి, నీటి పారుదల శాఖ మధుసూధన్‌రెడ్డి, ఈఈ సుధాకర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

16 మంది డెప్యుటీ సర్వేయర్ల నియమాకం

కడప సెవెన్‌రోడ్స్ : జిల్లాలో 16 మంది డెప్యూటీ సర్వేయర్లను ప్రభుత్వం నియమించింది. 2016 ఏపీపీఎస్సీ పరీక్షల్లో అర్హత సాధించిన వీరిని డెప్యుటీ సర్వేయర్లుగా నియమించారు. శుక్ర వారం ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ నాగేశ్వరరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ హనుమాన్ ప్రసాద్ వీరికి నియమాక ఉత్తర్వు లను అందజేశారు. డెప్యుటీ సర్వేయర్లుగా నియమితులైన వీరికి శ్రీకాళహస్తిలో ఈటీఎస్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. అనంతరం కడప, మరికొన్ని ప్రాంతాల్లో సర్వే శిక్షణ ఇస్తారు. అనంతరం వీరికి పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన



గ్రామీణులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

యూనివర్సిటీ క్యాంపస్: కరకంబాడి రోడ్డులోని ఎస్వీ ఇంజినీ రింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 2 నుంచి 5 వరకు 'జన్మభూ మి–మాఊరు' కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలపై గ్రామీణులకు అవగాహన కల్పించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.సుధాకర్ రెడ్డి తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళం పరిధిలోని వెంకటాపురం, అన్నాసామి పల్లె, అల్లిమిట్ట గ్రామాల్లో పర్యటించి బహిరంగ మల,మూత్ర విసర్జన నిర్మూ లన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, మధ్యాహ్న భోజన పథకం, ఆరోగ్యం, పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో మహిళా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్‌లు చెన్నకృష్ణారెడ్డి, సుజనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విస్తారంగా ఉల్లి సాగు



వేములలో సాగైన ఉల్లి

వేముల :

రబీలో ఉల్లి సాగుపై రైతులు దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా 3200హెక్టార్ల లో ఉల్లి సాగైంది. మార్కెట్‌లో ధరలు నిలక డగా ఉండటంతో రైతులు సాగుకు ఆసక్తి చూపారు. ప్రస్తుతం ఉల్లి పంట గడ్డలు వేసే దశలో ఉంది. మరో రెండు నెలల్లో దిగు బడులు రానున్నాయి. కాగా ఏడాదిన్నరగా ఉల్లి ధరలు పుంజుకోలేదు. గత రెండు నెలల నుంచి మార్కెట్‌లో ఉల్లి ధరలు పెరిగాయి. దీంతో రైతులు రబీలో ఉల్లి సాగునే ఎంచుకున్నారు. గతంలో ధరలు వస్తాయనే ఆశతో ఉల్లి సాగు చేసినా ధరల్లేక సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపో యారు. పెట్టుబడులు కూడా గిట్టుబాటు కాలేదు. ఉల్లి గడ్డలను కొనుగోలుకు వ్యాపా రులు కూడా మొగ్గు చూపలేదు. తోటలలో రైతులు ఉల్లి గడ్డలను వదిలేసిన పరిస్థితులు ఉన్నాయి. అయినా రైతు ఉల్లి సాగును వద ల్లేదు. సాగులో నష్టాలు వస్తున్నా.. ధరలు వస్తాయనే ఉద్ధేశ్యంతో ఒక్క రైతు ఎకరా, రెండు ఎకరాలలో ఉల్లిని సాగు చేశారు. గత ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన ఉల్లికి ధరలు రావడంతో రైతులకు ఆదాయం వచ్చింది.

> **జిల్లాలో ఉల్లి సాగు :** 3200హెక్టార్లు
> **మార్కెట్ ధర(క్వింటా) :** రూ.2800
> **పెట్టుబడులు :** రూ.9.60కోట్లకుపైనే

దీంతో రైతులు రబీలో ఉల్లిని సాగు చేశారు. గత ఏడాది ఆగస్ట్ నెలలో కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు నిండటంతో బోర్లలో భూగర్భజలాలు పెరిగాయి. దీంతో వ్యవ సాయ బోర్లలో నీరు పుష్కలంగా ఉండ టంతో రైతులు రబీలో ఉల్లి సాగు చేశారు.

జిల్లాలో 3200హెక్టార్లలో సాగు..

జిల్లా వ్యాప్తంగా ఉల్లి సాగు 3200హె క్టార్లలో సాగైంది. వేముల, తొండూరు, వేంపల్లె, మైలవరం, జమ్మలమడుగు, దువ్వూరు, వీరపు నాయునిపల్లె, ముద్దనూరు మండ లాల్లో అత్యధికంగానూ, మిగిలిన మండ లాల్లో అక్కడక్కడ రైతులు ఉల్లిని సాగు చేశారు. ఉల్లి పంట సెప్టెంబర్ చివరి, అక్టో బరు మొదటి దశలో సాగైంది. ప్రస్తుతం పంట గడ్డ దశలో ఉంది. పంట కాలం 4నె లలు కాగా.. ఇప్పటికే సాగై రెండు నెలలు దాటింది. మరో రెండు నెలల్లో దిగుబడులు రానున్నాయి.

ఎకరాకు రూ.30 వేలకుపైనే పెట్టుబడులు

ఉల్లి సాగులో పెట్టుబడులు ఎకరాకు రూ.30వేలకుపైనే అవుతున్నాయని రైతులు చెబుతు న్నారు. ఉల్లి విత్తనాలు, సత్తువలు, కలుపు తీసే కూలీల ఖర్చులు కలుపుకొని పెట్టుబడులు అవుతున్నాయి. ఉల్లి పంటకు ఎక్కువగా తెగుళ్లు సోకుతాయి. వారానికొకసారి మందులను స్ప్రే చేయాల్సి ఉంటుంది. దీంతో మందులకు అదనంగా ఖర్చులు అవుతున్నాయి.

ధరల నిలకడతో మొగ్గుచూపుతున్న రైతులు

ఉల్లికి మార్కెట్‌లో ధరలు నిలకడగా ఉండ టంతో రైతులు సాగుకు మొగ్గు చూపుతు న్నారు. రెండు నెలల క్రితం ఉల్లి ధరలు క్వింటా వెయ్యిలోపే ఉండేవి. దీంతో సాగు చేసిన రైతులకు పెట్టుబడులు చేతికం దాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన రైతులకు ఉల్లిని ఈ ధరలతో అమ్ముకోలేకపో యారు. అయితే ఆలస్యంగా సాగు చేసిన రైతులకు ధరలు ఉండటంతో ఆదాయం వచ్చింది. మార్కెట్‌లో ధరలు ఇలాగే ఉండ టంతో రబీలోనూ ఉల్లినే ఎంచుకుని రైతు లు సాగు చేశారు.

ఉల్లిని సాగు చేస్తూనే ఉంటా..

ఏటా ఉల్లి పంట సాగు చేస్తా. సాగులో నష్టాలు వస్తున్నా.. ధరలు వస్తాయనే ఆశ తో సాగు చేస్తున్నా. పెట్టుబడులు పెరిగిపో తున్నా ఉల్లిసాగును వదులుకోలేదు. ఎకరాకు రూ.30వేలకుపైనే పెట్టుబడులు అవుతున్నాయి.
– *గంగిరెడ్డి(రైతు)*, నారేపల్లె, వేముల

ధరలు నిలకడగా ఉండటంతో..

ఉల్లి ధరలు మార్కెట్‌లో నిలకడగా ఉన్నాయి. గత రెండు నెలలుగా ఇదే ధరలు ఉన్నాయి. సాగు సమ యంలో ఉన్న ధరలు.. దిగుబడులు చేతికొచ్చేవ రకు ఉంటాయనే ఆశతో ఉన్నాం. మార్కెట్ ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఉల్లి సాగు చేశా.
– రామకృష్ణారెడ్డి (ఉల్లి రైతు), వేముల

ధరలు ఇంకొన్నాళ్లు ఇలాగే ఉండొచ్చు..

ఉల్లి సరఫరా తగ్గడంతో డిమాండ్ పెరిగింది. ధరలు ఇంకొన్నాళ్లు ఇలాగే ఉండొచ్చు. ఉల్లి దిగుబడులు పెరిగి తేనే ధరలు తగ్గే అవకాశం ఉంది. అంతవరకు ఉల్లి ధరలు నిలకడగానే ఉంటాయి. మరో రెండు నెలలు ఇదే పరిస్థితి ఉంటుంది.
– వెంకటేశ్వరరెడ్డి (ఉద్యాన శాఖ ఏడీ), కడప

జన్మభూమి సభల్లో జాగ్రత్తగా పని చేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్, వేదికపై పక్కనే ఎమ్మెల్యే,టీడీపీ నేతలు

రాయచోటిఅర్బన్: జన్మభూమి గ్రామసభల నిర్వహ ణ తీరుతో పాటు సమస్యల పరిష్కారం తదితర అంశాలన్నీ నేరుగా సీఎం చంద్ర బాబు పరిశీలిస్తా రని, అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని కలెక్టర్ బాబురావునాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌ఎన్‌కాలనీ ప్రాథమికోన్నత పాఠశా లలో 13,14,15 వార్డుల జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ సరైన రీతిలో గ్రామసభలు నిర్వహించి ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు. సభలో ప్రజల నుంచి అర్జీల వివరాలతో కూడిన నివేదిక ఆన్‌లైన్ చేయిస్తున్నామ న్నారు. వీటిని సీఎం స్వయంగా పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఈ విషయాలను గుర్తెరిగి గ్రామసభల నిర్వహణతో పాటు నివేదికల తయారీలో అధికారులు తగు జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడా ల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. ముఖ్యంగా మరుగు దొడ్ల నిర్మాణంపై అధికారులు శ్రద్ధ పెట్టాలని తెలిపారు. సంక్షేమ పథకాల అమలుకు అర్హుల ఎంపికలో కులాలకు, పార్టీలకు ప్రాధాన్యతనివ్వరాదని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మా ణ పనుల కారణంగా దెబ్బతిన్న పైపులైన్‌ను వీలైనంత త్వర గా పునరుద్దరించాలని కోరారు. పట్టణంలో అన్ని ప్రాంతాల ప్రజలకు నిత్యం కుళాయిల ద్వారా తాగు నీరందించాల న్నారు. ప్రభుత్వ పథకాలన్నింటిని సద్వినియోగం చేసు కోవాలన్నారు. పట్టణంలో పారిశుధ్య పనుల నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం మాజీ కేంద్రమంత్రి సాయిప్రతాప్ మాట్లాడుతూ అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ నసీబూన్‌ఖానం, కౌన్సిలర్లు ఫయాజ్ అహమ్మద్, దశరథ రామిరెడ్డి,సలావుద్దీన్, టీడీపీ నేతలు ప్రసాదబాబు, రమే ష్‌రెడ్డి, గాజుల ఖాదర్‌బాష, మున్సిపల్ కమిషనర్ ప్రసాద రాజు తదితరులు ప్రసంగించారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



మృతి చెందిన భాస్కర్‌రెడ్డి

బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని చౌద రివారిపల్లెకు చెందిన రైతు పోలు భాస్కర్‌రెడ్డి (45) శుక్రవారం రాత్రి పొలం వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు.. భాస్కర్‌రెడ్డి తన పొలం వద్ద వ్యవసాయ మోటార్ వేసేందుకు రాత్రి 8.30 గంటల ప్రాంతంలో వెళ్లాడు.షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదానికి గురై పడిపోయా డు.సమీపంలోని రైతులు అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడు.ఈ విషయాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. వారు ఇక్కడి వచ్చారు. భాస్కరరెడ్డి మృతదేహాన్ని చూసి భోరున విలపించారు.

తల్లి మందలించినందుకే ఆత్మహత్య

రాయచోటిటౌన్ : మద్యానికి బానిస అయ్యాయని తల్లి మందలించినందుకే తురుముల రాజశేఖర్ (అలియాస్ నాగభూషణం) ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గురువారం రాత్రి గాలివీడు మండలానికి చెందిన రాజశేఖర్ చిన్నమండెం మండలం చిన్ననర్సుప ల్లెకు చెందిన ధనలక్ష్మిని 12 ఏళ్ల కిందట వివాహం చేసు కున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మూడేళ్ల కిందట జీవనోపాధి కోసం భర్త సౌదియాకు వెళ్లితే ఆయన భార్య కువైట్‌కు వెళ్లారు. రాజశే ఖర్ అప్పటికే మద్యానికి బానిస కావడంతో గల్ఫ్ నుంచి నాలుగు నెలల కిందట స్వగ్రామానికి చేరుకున్నాడు. వచ్చినప్పటి నుంచి మద్యానికి మళ్లీ బానిసయ్యాడు. ఈ విషయమై తల్లి మందలించింది. దీంతో మనస్థాపానికి గురైన ఆయన ఫ్యాన్ కొక్కీకి తాడు సాయంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటిలోని బంధువులు గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని తీసుకెళ్లి దహనసం స్కారాలు నిర్వహించడానికి గాలివీడులోని స్వగ్రామాని తీసుకెళ్లారు. ఇంతలో విషయం పోలీసులకు తెలిసింది. శనివారం పోస్టు మార్టరం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



క్యాలెండర్.. కథ ఇదీ!

కడప కల్చరల్:


నూతన సంవత్సరం వచ్చేసింది. ఇళ్లల్లో కొత్త క్యాలెండర్లు చోటు చేసుకుంటున్నాయి. కొత్త సంవత్సరం కానుకగా బంధుమిత్రులకు కానుకగా ఇచ్చేందుకు క్యాలెండర్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. అందులోనూ ఏడాదిపాటు ఉపయోగపడుతున్నందున దాదాపు అందరూ వీటికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

శైలి మార్చుకున్నాయ్....

ఇంతవరకు నెలలు, తేదీలకు పరిమితమైన క్యాలెండర్లు ప్రస్తుతం రకరకాల మార్పులను సంతరించుకున్నాయి. దాదాపు 50 రకాల క్యాలెండర్లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. సాధారణ క్యాలెండర్లే కాకుండా రంగురంగుల మల్టీకలర్, ఆయిల్ బోర్డు పేపర్‌తో క్యాలెండర్లను అత్యంత ఆకర్శణీయంగా రూపుదిద్దుతున్నారు. క్యాలెండర్ల వెనుకగల పేజీల్లో వాస్తు, పంచాంగం తదితర సమాచారాన్ని అందిస్తున్నారు. మహిళలను ఆకట్టుకునేందుకు బ్యూటీ టిప్స్, వంటల తయారీ, మెహందీ డిజైన్లు, వంటింటి చిట్కాలు, పుణ్యక్షేత్రాల వివరాలను అందిస్తున్నారు.


స్పెషలిస్టు క్యాలెండర్లు..

నూతన సంవత్సర సందర్భంగా విడుదలయ్యే క్యాలెండర్ల రంగంలో ప్రస్తుతం విపరీతమైన పోటీ నెలకొంది. ప్రముఖ పంచాంగకర్తల క్యాలెండర్లకు మంచి గిరాకీ ఉంటోంది. ముఖ్యంగా బుట్టె, తంగిరాల, పిడపర్తి, ములుగు తదితర పంచాంగకర్తలు రూపొందించిన క్యాలెండర్లు మార్కెట్లో విపరీతమైన ప్రచారంతో విడుదలవుతున్నాయి. టీటీడీ ఈ సందర్భంగా నాలుగు రకాల క్యాలెండర్లను ప్రచురిస్తోంది. మన జిల్లాకు చెందిన వాస్తు ప్రముఖులు తిరుపతిరెడ్డి పేరిట కూడా క్యాలెండర్లు విడుదలయ్యాయి.


సాధారణ క్యాలెండర్

తొలిసారిగా

మన జిల్లాలో తొలిసారిగా 1950లో రాయల్ అండ్‌కో వారు క్యాలెండర్లను రూపొందించి విక్రయించినట్లు తెలుస్తోంది. వారి దుకాణం కడప నగరంలోని వైవీ స్ట్రీట్‌లో ఉండేది. దుకాణ యజమాని జక్కా సుబ్బరాయులుశ్రేష్ఠి ఈ క్యాలెండర్లను రూపొందించే వారు. ఆ క్యాలెండర్ల సైజు, పేపరు కూడా ప్రత్యేకంగా ఉండడంతో ఆ పేపర్లకు రాయల్ సైజ్ పేపర్లుగా పేరు వచ్చింది. మొన్నటివరకు రాష్ట్ర వ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సాధించిన రాయల్ పెద్దబాలశిక్ష, రాయల్ అట్లాస్ కూడా ఆ కంపెనీ వారు రూపొందించినవే కావడం విశేషం. మద్రాసుకు చెందిన గోపాల్ అండ్‌కో, వెంకట్రామ్ అండ్‌కో కడపలో కూడా తమ శాఖలను విస్తరించి క్యాలెండర్లు విక్రయించి పేరు సాధించాయి. 1952 నుంచి కడప నగరం వైవీ స్ట్రీట్‌లో పలు దుకాణాలలో క్యాలెండర్లను విక్రయించడం మొదలు పెట్టారు.



వివిధ కంపెనీలకు చెందిన ప్యాకెట్ క్యాలెండర్లు

10 పైసలు నుంచి

కడప నగరంలో తొలిసారిగా 1950 ప్రాంతంలో క్యాలెండర్ ధర 10 పైసలుగా ఉండేది. నేడు రూ. 100 వరకు క్యాలెండర్లు లభిస్తున్నాయి. అతి చిన్న ప్యాకెట్ సైజ్ డైరీ లాంటి క్యాలెండర్లు రూ. 10–30 వరకు మార్కెట్లలో లభిస్తున్నాయి.

10లోపు రుణ యూనిట్ల ను అప్‌లోడ్ చేయాలి

కడప రూరల్: ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 11న నిర్వహించే ఎస్సీ వర్గాల మెగా గ్రౌండింగ్ మేళాలో భాగంగా లబ్ధిదారులు బ్యాంకుల ద్వారా పొందిన రుణ యూనిట్ల వివరాలను 10వ తేదీలోపు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2016–2017, 2017–2018 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రుణాలను ఆయా బ్యాంకర్లు లబ్ధిదారులకు అందజేయాలని పేర్కొన్నారు. ఈ విషయమై లబ్ధిదారులు బ్యాంకర్లను సంప్రదించి రుణ యూనిట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించాలని తెలిపారు. అందుకు బ్యాంకర్లు లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేసి సహకరించాలని కోరారు.

దాతల కృషి అభినందనీయం



కడప ఎయిర్‌పోర్టులో విమానం ఎక్కేందుకు వచ్చిన విద్యార్థులు

కడప కోటిరెడ్డి సర్కిల్: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు దాతల కృషి అభినందనీయమని హిమకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణయ్య, కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి రవిశంకర్ అన్నారు. శుక్రవారం సింహాద్రిపురం మండలంలోని హిమకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల విమాన ప్రయాణానికి రూ. 80 వేలను ప్రొద్దుటూరుకు చెందిన వ్యాపార వేత్త బసిరెడ్డి రమేష్‌రెడ్డి అందజేశారు. 28 మందికి ఈ అవకాశాన్ని కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ పరీక్షలు నిర్వహించి అందులో ఎంపికైన 16 మంది విద్యార్థులు, 12 మంది ఉపాధ్యాయులను మొత్తం 28 మందిని విమాన ప్రయాణానికి ఆయన ఖర్చు భరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

7న సీమ జిల్లాల రజక ప్రతినిధుల సమావేశం

కడప కోటిరెడ్డి సర్కిల్: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం అధ్యక్షులు చెన్నూరు శ్రీనివాసులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యమ కార్యచరణ కోసంఈ నెల 7న సీమ రజక ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి రాయలసీమలోని నాలుగు జిల్లాల నుంచి రజకులు పాల్గొని అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.

10న భవిష్యనిధి అదాలత్

కడప కల్చరల్: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ తమ శాఖ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్లకు సంబంధింధించిన సమస్యల పరిష్కారానికి ఈనెల 10న 'నిధి ఆప్‌కే నికట్' పేరిట ప్రత్యేక అదాలత్ నిర్వహిస్తోందని సంస్థ రీజినల్ కమిషనర్ బాలకృష్ణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖాతాదారుల కోసం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల కోసం, ఉద్యోగుల కోసం సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు, ఎగ్జెంటెడ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ల ఉద్యోగుల కోసం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రీజినల్ పీఎఫ్ కమిషనర్–2 ఈ ఫిర్యాదులను స్వీకరించి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని తెలిపారు. కడప నగరంలోని రైల్వేస్టేషన్‌రోడ్డులోగల సంస్థ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన పీఎఫ్ సభ్యులు తమ ఫిర్యాదులను తమ సంస్థ పౌరసంబంధాల అధికారికి ఉత్తరం లేదా ఫ్యాక్స్ లేదా ఈ–మెయిల్ ద్వారా తమ పీఎఫ్ నెంబరు, చిరునామా, మొబైల్ నెంబర్లతో ఫిర్యాదు అంశాన్ని పంపాలన్నారు. కవరుపై నిధి ఆప్‌కే నికట్ అని తప్పక రాయాలని సూచించారు. కర్నూలు, చిత్తూరు, నెల్లూరు జిల్లాల పీఎఫ్ సభ్యులు తమ ఫిర్యాదుల పరిష్కారానికి ఆయా జిల్లాల పీఎఫ్ కార్యాలయాల్లో సంప్రదించాలని కోరారు.

హోదాలను మరిచి ప్రవర్తించారు

సీఎం, కలెక్టర్‌పై వైఎస్‌ఆర్‌సీపీ నాయకుల మండిపాటు

కడప కార్పొరేషన్: సీఎం చంద్రబాబు నాయుడు, కలెక్టర్ బాబూరావు నాయుడు పులివెందులలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో తమ హోదాలను మరిచి ప్రవర్తించారని వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి బి.కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం వైఎస్‌ఆర్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గండికోటలో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రూ.1300 కోట్లు వెచ్చించారన్నారు. చంద్రబాబు వచ్చాక నాలుగేళ్లలో చిన్న చిన్న పనులకు కేవలం రూ.70కోట్లు మాత్రమే వినియోగించారన్నారు. కుప్పం కంటే ముం దు పులివెందులకే నీళ్లు ఇస్తున్నామని ఇరిగేషన్ మంత్రి దేవినేని చెప్పడం హాస్యాస్పదమన్నారు. పులివెందులకు నీళ్లు ఇవ్వకుండా కుప్పంకు తీసుకెళ్లడం ఎలా సాధ్యమో మంత్రి చెప్పాలన్నారు. పార్లమెంటు సభ్యున్ని జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నా రు. పంచాయతీరాజ్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్‌రెడ్డి, నగర అధ్యక్షుడు పులి సునీల్‌కుమార్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మొండిబకాయిలపై '52'రూల్!

అధికారులకు శిక్షణ కార్యక్రమం


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఈఓ వెంకటరత్నం

కడప అగ్రికల్చర్: జిల్లాలో సహకార సంఘాల్లో సభ్యులుగా ఉంటూ రుణాలు చెల్లించకుండా మొండి బకాయిదారులుగా ఉన్న వారిపై 'రూలు 52'(ఆస్తుల జప్తు) ప్రయోగించి రుణాలను రాబట్టాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ వెంకటరత్నం ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కడప నగరంలోని డీసీసీ బ్యాంకు సభా భవనంలో సహకార, బ్యాంకు అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో సీఈఓ మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల్లోని సభ్యులు కొందరు తీసుకున్న రుణాలను చెల్లించడం లేదన్నారు.వారికి గతంలో అనేకసార్లు నోటీసులు పంపినా కూడా ఉలుకుపలుకు లేదని తెలిపారు. ఇప్పుడు ఆయా బకాయిదారులపై రూలు 52ను ప్రయోగిస్తామని వివరించాలన్నారు. సాధ్యమైనంత వరకు రుణ బకాయిదారులను రూలు 52 పరిధిలోకి రాకుండా చూడాలని అన్నారు. ఇందుకు సహకారశాఖ అధికారులు, బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, ఏపీ సహకార యూనియన్ డైరక్టర్ పివి శేషారెడ్డి, డీసీఓ పొమ్మేనాయక్, శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొని మాట్లాడారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించిన ఎమ్మార్పీఎస్ నాయకులు


బీజేపీ నేతలకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కడప కోటిరెడ్డి సర్కిల్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆ బిల్లును బీజేపీ నాయకులు నెగ్గించే ప్రయత్నం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వెలగచర్ల శివయ్యమాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీజేపీ నాయకుడు పుష్పాల శ్రీనాథరెడ్డి, కందుల రాజమోహన్‌రెడ్డిలకు వినతిపత్రాలిచ్చారు. ఈ సందర్భంగా శివయ్య మాదిగ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేపడతామన్న బీజేపీ నేతలు అధికారంలోకి వచ్చాక మాటమార్చారన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రధాని మోదీ, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు దృష్టికి తీసుకు వెళతామన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిన్నయ్యమాదిగ, జిల్లా అధికార ప్రతినిధి గంగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కడపలో ఉక్కు ఫ్యాక్టరీకి సన్నాహాలు

జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్రం సన్నాహాలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకులు కందుల రాజమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మెకాన్ సంస్థ వారు అధ్యయనం చేసి వైఎస్సార్ జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయవచ్చని తెలియజేస్తూ ఆ నివేదికను కేంద్రానికి అందజేశారన్నారు. గురువారం మెకాన్ సంస్థ ప్రతినిధులు అనంతపురం జిల్లాలో, శుక్రవారం వైఎస్సార్ జిల్లాలో పర్య టించిందన్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటుకు కావాల్సిన భూమి, విద్యుత్, నీటి వసతి, రహదారులు, ముడిసరుకు కావాలని, ఇవన్నీ రాష్ట్ర ప్ర భుత్వం సమకూరిస్తే కేంద్ర ప్రభుత్వం పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, సింగా రెడ్డి శ్రీరామచంద్రారెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు భవానీరెడ్డి, బీజేఎంఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చలమారెడ్డి, నగర అధ్యక్ష, కార్యదర్శులు పట్నం ఎరికలప్ప, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర



మనవడ్ని చూసినాం.. చాలు



‘మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..’ అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం


గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి


ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..




తలపాగా ఇ


నవరత్నాలు తెస్తా : అకా






చెల్లెమ్మ అభివాదం..


జగనన్న అభిమానం..


రాజన్న బిడ్డను చూడాలని..


జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

న ఉత్సాహం

Praja Sankalpa Yatra

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే
బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

రైతు బిడ్డగా..


...లా చుట్టాలి..


...్కచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత


అధైర్యపడొద్దు అండగా ఉంటా..


నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..


తాత కష్టం వింటున్న మనుమడు



అనురాగ హారతి


గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ


జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక


యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు


కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత


గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా


సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..

నాలుగోరోజూ అదేతీరు

కడప అగ్రికల్చర్ :

జన్మభూమి కార్యక్రమం నాలుగో రోజు నిరసనల మధ్యనే ముగిసింది. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా యంత్రాంగం సభలను నిర్వహించింది. ఒంటిమిట్ట మండలం సాలాబాద్‌లో తాగునీటి కోసం తిప్పలు పడుతుంటే అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అట్లూరు మండలం కామసముద్రం జన్మభూమిలో అదే గ్రామానికి చెందిన జన్మభూమి కమిటీ సభ్యుడు శివచంద్రారెడ్డి సమస్యలు పరిష్కారం కానపుడు గ్రామసభలు దేనికని అధికారులపై చిందులు వేశారు. ప్రొద్దుటూరు 13వ వార్డులో టీడీపీ కౌన్సిలర్ శకుంతల భర్త నారాయణస్వామి సభలో మాట్లాడుతూ ఎన్నిమార్లు చెప్పినా సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని కమిషనర్‌ను, అధికారులను నిలదీశారు. కడపలోని 34వ వార్డు సభలో టీడీపీ నగర అధ్యక్షుడు జిలానీబాష మాట్లాడుతూ మా ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరు చేసిందనగానే అధ్యక్ష స్థానంలో కార్పొరేటర్ హరూన్‌బాబు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక్క ఇళ్లయినా నిర్మించారో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. దీంతో టీడీపీ నాయకులు తప్పించుకునే ప్రయత్నంలో ఈ విషయం అధికారులను అడిగాలని సూచించారు. రాయచోటిలో నిర్వహించిన సభలో కలెక్టర్ బాబూరావునాయుడు పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో కొన్నిచోట్ల నిరసనలు తెలుపుతారని తెలుసుకున్న అధికారులు ఆయా ప్రాంతాల్లో పాఠశాలల పిల్లలను సభలో కూర్చొబెట్టుకుని జన్మభూమి కార్యక్రమాన్ని మమ అనిపిస్తున్నారు. ఇందుకు కడప నగరంలోని ఉర్దూ మున్సిపల్ హైస్కూలులో నిర్వహించిన సభే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. కమలాపురంలో కేవలం పింఛన్లు తీసుకునే వృద్ధులు, డ్వాక్రా మహిళలు, స్కాలర్‌షిప్పులు తీసుకునే తల్లిదండ్రులతో సభ నడిపించారు.

ఇనగలూరులో ఉద్రిక్తత..

సతీష్‌రెడ్డిని గ్రామస్తులు అడ్డుకోవడంతో ఇనగలూరులో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అక్కడ ఉన్న టీడీపీ నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకుల మధ్య వాగ్వాదాలు జరిగాయి. తొండూరు ఎస్ఐ శ్రీనివాసులు కలుగజేసుకుని ఇరువర్గాల వారికి నచ్చజెప్పి ఘర్షణలు జరగకుండా చూశారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ జయరామయ్య, ఏఓ కిశోర్ నాయక్, ఎంఈఓ వెంకట్రావిఁరెడ్డి, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ లేకుండా ఎలా వచ్చావు..!

తొండూరు : ప్రొటోకాల్ లేకుండా జన్మభూమి సభలో ఎలా పాల్గొంటావు అంటూ మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డిని గ్రామస్తులు అడ్డుకున్నారు. శుక్రవారం మండలంలోని ఇనగలూరు, అగడూరు గ్రామాల్లో తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, ఎంపీడీఓ మల్లేశ్వరి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్‌లు సావిత్రమ్మ, చంద్ర కళావతి, ఎంపీటీసీ శివశంకర్‌రెడ్డి అధ్యక్షతన జన్మభూమి గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ భూమిరెడ్డి జయప్రద, జెడ్పీటీసీ సభ్యురాలు బండి లక్ష్మీనారాయణమ్మలు హాజరయ్యారు. ఉదయం నుంచి మధ్యాహ్న భోజన విరామ సమయం వరకు గ్రామస్తులు సమస్యలను అధికారులకు వివరించారు. కార్యక్రమంలో మండల కో.ఆప్షన్ మెంబర్ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

మీకు మాట్లాడే అర్హత లేదు..

ఇనగలూరు జన్మభూమి గ్రామసభకు శుక్రవారం మధ్యాహ్నం మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, మండల టీడీపీ నాయకుడు శివమోహన్‌రెడ్డి వచ్చారు. సతీష్‌రెడ్డి వేదికపై కూర్చొనేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. మైకు తీసుకుని సతీష్‌రెడ్డి మాట్లాడుతుండగా..మీకు మాట్లాడే అర్హతలేదని అన్నారు. దీంతో వెంటనే మైక్‌ను ప్రక్కనపెట్టాడు. పులివెందుల జన్మభూమి సభలో సీఎం చంద్రబాబుకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సమస్యలు వివరిస్తుంటే మీరు ఎందుకు మైకు లాక్కున్నారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులకు ఒక న్యాయం.. ప్రతిపక్షపార్టీ నేతలకు మరొక న్యాయమా అంటూ మండిపడ్డారు. దీంతో సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చేతిలో నుంచి మైక్ లాక్కోవడాన్ని మేం ఖండించామని.. తెలియకుండా పొరపాట్లు జరుగుతుంటాయి.. వాటిని సర్దుకునిపోవాలంటూ వివరించారు. నేను ఇక్కడికి రాజకీయంగా రాలేదని సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వచ్చామని వివరించారు.10సార్లు పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకుంటే మీ వెంట ఉన్న నాయకుడే మాకు రాకుండా అధికారులతో చెప్పి తీయించారని వారు మండిపడ్డారు. దీంతో సతీష్‌రెడ్డి అక్కడినుంచి వెళ్లిపోయారు.

సొమ్మసిల్లిన మహిళను తీసుకెళ్తున్న డాక్టర్ శ్రీకల్పన



గ్రామసభలో సొమ్మసిల్లిన మహిళ

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు మండలంలోని సోములవారిపల్లె గ్రామ పంచాయతిలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి– మా ఊరు గ్రామ సభలో సల్మా అనే మహిళ కళ్లు తిరిగి పడిపోయారు. పంచాయతీ పరిధిలోని ఈశ్వరరెడ్డినగర్‌లో గ్రామ సభ నిర్వహిస్తుండటంతో ఆమె ఇంటి కోసం దరఖాస్తు రాసుకొని వెళ్లారు. ముందుగా అధికారుల ప్రసంగం వినాలని, తర్వాతనే అర్జీలు తీసుకుంటామని చెప్పడంతో సల్మా జనం మధ్యలో కూర్చుండిపోయారు. సుమారు 11.30 సమయంలో గర్భిణీ అయిన ఆమె ఉన్నట్టుండి కళ్లు తిరిగి కుర్చీలోనే పడిపోయారు. జనం కేకలు వేయడంతో సభలో కూర్చున్న డాక్టర్ శ్రీకల్పన ఆమెను బయట ఉన్న వైద్య శిబిరం వద్దకు తీసుకెళ్లారు. సిబ్బంది సపర్యలు చేయగా, డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించడంతో ఆమె కోలుకున్నారు.

సైనిక అధికారులకు ప్రత్యేక గౌరవం

- టోల్‌ప్లాజాల వద్ద రుసుం చెల్లించాల్సిన పనిలేదు
- జిల్లా సైనిక సంక్షేమ అధికారి డాక్టర్ ఎం. రామచంద్రారెడ్డి

వైవీయూ: ఆర్మ్‌డ్ ఫోర్స్ సిబ్బందికి ఇక నుంచి ప్రత్యేక గౌరవం లభించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా సైనిక సంక్షేమ అధికారి డాక్టర్ ఎం. రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశరక్షణ కోసం వెలకట్టలేని సేవలందిస్తున్న త్రివిధ దళాల సైనికులు, అధికారులకు మరింత గౌరవం ఇచ్చేలా ప్రభుత్వం గత నెలలో ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం జాతీయ రహదారుల్లో ఏర్పాటు చేసిన టోల్ ప్లాజాల వద్ద టోల్ రుసుం లేకుండా ప్రయాణించే సౌకర్యాన్ని పునరుద్ధరించినట్లు తెలిపారు. టోల్‌ప్లాజాల వద్ద సైనికులు/మాజీ సైనికులు వారి ఐడెంటిటీ కార్డు చూపించి టోల్ ఫీ చెల్లించాల్సిన పనిలేకుండా ప్రయాణం చేయవచ్చని ఆయన తెలిపారు.

8న మాజీ సైనికుల ప్రజావాణి

వైవీయూ: ఈనెల 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జిల్లా సైనిక సంక్షేమ అధికారి డాక్టర్ ఎం. రామచంద్రారెడ్డి తెలిపారు. మాజీ సైనికులు, వారి కుటుంబసభ్యులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే ప్రజావాణి ద్వారా తమదృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ఎర్రచందనం స్మగ్లింగ్‌ను నిరోధించాలి

రైల్వేకోడూరు అర్బన్: శేషాచలం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లింగ్‌ను క్షేత్రస్థాయిలో నిరోధించడానికి అన్ని చర్చలు తీసుకొంటున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఐజీ కాంతారావు తెలిపారు. పట్టణంలోని టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో ఆయన సమీక్షిం చారు. ఆయన మాట్లాడుతూ అడవుల్లో ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టడానికి క్షేత్రస్థాయిలో చర్యలలో భాగంగా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది రాత్రివేళల్లో అడవుల్లోనే ఉంటూ కూంబింగ్ చేస్తున్నార న్నారు. టాస్క్‌ఫోర్స్‌కు పోలీస్‌శాఖ, అటవీశాఖ పుర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఇంతవరకు అడవుల్లో ఎర్రచందనం లోడింగ్‌పాయింట్లు 198, అడవుల్లోకి ప్రవేశాలు 165 గుర్తించామన్నారు. 2012నుండి అడవుల్లో 10 ఎన్‌కౌంటర్లు జరిగితే 31మంది స్మగ్లర్లు మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ హరినాథబాబు, సబ్ డీఎఫ్ఓ ధర్మరాజు, ఆర్ఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత స్థానాలకు చేరుకోవాలి



విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న అతిథులు

చింతకొమ్మదిన్నె : అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెక్‌ఫెస్ట్ (సాంకేతిక ఉత్సవం)ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనంతపురం జేఎన్‌టీయూ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చెన్నారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే సాంకేతికంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. అన్నమాచార్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక విద్యలో మార్పులను అందిపుచ్చుకోవడానికి ఇలాంటి టెక్‌ఫెస్ట్‌లు ఉపయోగపడతాయన్నారు. అనంతరం వివిధ కళాశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీఎస్ఎస్ఎస్ మూర్తి, కేఎల్ఎం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఖాజాపీర్, శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ జేవీఆర్ రమణ, స్విస్ట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, ప్రొద్దుటూరు రాజరాజేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీరసుదర్శన్ రెడ్డి, కడప ఏఐటీఎస్ వైస్ ప్రిన్సిపల్ శశికుమార్, రాజంపేట ఏఐటీఎస్ కళాశాల విభాగాధిపతులు డాక్టర్ రహీం, ప్రసన్నకుమార్, మురళీమోహన్, చందన, షకీల్ అహ్మద్, నాగరాజు, విజయనిర్మల, లలిత్‌కుమార్, శంకర్‌రెడ్డి, ఏఓ రామసుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సాధనే ధ్యేయంగా..

✦ కొనసాగుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ✦ 3,380 మంది హాజరు



అభ్యర్థులకు సూచనలిస్తున్న స్టెప్ సీఈఓ మమత



పరుగుపందెంలో అభ్యర్థులు



జిగ్‌జాక్ నడకలో అభ్యర్థులు

కడప కల్చరల్:

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ మూడవరోజు శుక్రవారం కూడా కొనసాగింది. నెల్లూరు, కర్నూలు జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఆర్మీలో సోల్జర్ జనరల్ డ్యూటీ ఉద్యోగానికి నిర్వహించిన పరీక్షల్లో పాల్గొన్నారు. మూడవరోజు కూడా ఎంపిక ప్రాంతాలు పూర్తిగా ఆర్మీ అధికారుల ఆధీనంలో ఉండిపోయాయి. స్థానిక అధికారులుగానీ, కనీసం పోలీసులుగానీ నామమాత్రంగా కనిపించారు. విజ య వాడ నుంచి యువజన సర్వీసులశాఖ అధికారి మెహరాజ్ ఆర్మీ ఎంపికల తీరును పరిశీలించేందుకు వచ్చారు. ఎంపికలు నిర్వహిస్తున్న దాదాపు అన్ని విభాగాలను ఆయన దగ్గరుండి పరిశీలించారు.

- అభ్యర్థులకు ఉదయం 6.00 గంటల నుంచి ఎంపిక ప్రక్రియను చేపట్టారు. మొదట లాంగ్‌రన్, కమ్మిపై జిగ్‌జాగ్‌గా నడవడం, పుల్‌ప్స్, లాంగ్‌జంప్ తదితర పోటీలు నిర్వహించి అర్హత సాధించిన వారికి ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలు చేసి సర్టిఫికెట్లను పరిశీలించారు. నెల్లూరు నుంచి అభ్యర్థులు తక్కువగా వచ్చారు. ఇక్కడ ఎంపికైన వారికి గుంటూరులో ఫిట్‌నెస్ పరీక్షలతోపాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని నిర్వాహక అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సీఈఓ మమత, సైనిక సంక్షేమాధికారి రామచంద్రారెడ్డి, స్టెప్ మేనేజర్ వీవీ సుబ్బారాయుడు పాల్గొన్నారు. శనివారం సోల్జర్ టెక్నికల్ ఉద్యోగాలకు గుంటూరు, అనంతపురం జిల్లాలకు చెందిన అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించనున్నారు.

ప్రోటోకాల్ జీఓను సవరించాలి

జెడ్పీ చైర్మన్ గూడూరు రవి



కడప కోటిరెడ్డి సర్కిల్ : ప్రోటోకాల్ జీఓ ఎంఎస్ నెం. 520ను సరిచేయాలని జెడ్పీ చైర్మన్ గూడూరు రవి తెలిపారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 13 జిల్లా పరిషత్ చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులను 520 జీఓ అవమానపరిచేదిగా ఉందన్నారు. జిల్లాలో ప్రథమ పౌరుడిగా ఉన్న తమకు గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు. 13 జిల్లా పరిషత్ చైర్మన్లు, మండల అధ్యక్షుల తరుపున ప్రోటోకాల్ విషయంలో సవరించాలని కోరుతున్నామన్నారు. ప్రోటోకాల్ విషయంలో తనను అవమానించారని, ఈ విషయమై తాను శుక్రవారం ధర్నా చేస్తానని చెప్పానన్నారు. కలెక్టర్ ఇచ్చిన వివరణతో దీక్షను తాత్కాలికంగా వాయిదా వేశానన్నారు. ప్రభుత్వం నుంచి జిల్లా పరిషత్‌లకు, మండల పరిషత్‌లకు ఎలాంటి నిధులు అందడం లేదన్నారు. కనీస గౌరవం కల్పిస్తూ ప్రోటోకాల్ జీఓను సవరించాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన వివరించారు.

మహిళ ఆత్మహత్య

- భార్య, భర్త మధ్య విభేదాలే కారణమా?
- రిమ్స్ మార్చురీకి మృతదేహం



మంజుదేవి మృతదేహం

కడప అర్బన్ : కడప నగరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో హబీబుల్లా వీధిలో నివసిస్తున్న మంజుదేవి(32) అనే మహిళ గురువారం రాత్రి తాను నివసిస్తున్న ఇంటి పడక గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బంధువుల, పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో మధురైలో స్థిరపడ్డ మంజుదేవి తల్లిదండ్రులు అక్కడ స్టేషనరీ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. 12 సంవత్సరాల కిందట కడప నగరం హబీబుల్లావీధికి చెందిన మంగల్‌చంద్ అనే వ్యక్తికి మంజుదేవికి వివాహం జరిగింది. వీరికి సేజల్ (11), అంజలి (9), మనీష్ (7) అనే పిల్లలు ఉన్నారు. మంగల్‌చంద్ ఆర్కేఎం స్ట్రీట్‌లో కాజల్ రెడీమేడ్ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. తన తల్లిదండ్రులు, బంధువులతోపాటు ఒకే ఇంటిలో ఉంటున్నాడు. గురువారం రాత్రి 10.30 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడడంతో ఇరువురు కుమార్తెలతో తల్లి మంజుదేవి పడక గదిలో పడుకుంది. కుమారుడు మనీష్‌తోపాటు హాలులో అందరితో కలిసి మంగల్‌చంద్ పడుకున్నాడు. తెల్లవారి చూసేసరికి ఫ్యాన్‌కు మంజుదేవి చీరెతో ఉరేసుకుని వేలాడుతుండడంతో వెంటనే భర్త, బంధువులు రక్షించే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే ఆమె మృతి చెంది ఉంది. కడప అర్బన్ సీఐ దారెడ్డి భాస్కర్‌రెడ్డి, టుటౌన్ ఎస్ఐ అమర్‌నాథరెడ్డి తమ సిబ్బందితో కలిసి మృతదేహాన్ని, ఇంటిని పరిశీలించారు.

మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మార్చురీకి తరలించారు. అయితే మృతురాలి తల్లిదండ్రులు మధురై నుంచి కడపకు వచ్చి ఫిర్యాదు చేసిన తర్వాత కేసు నమోదు చేస్తామని ఎస్ఐ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. భార్యాభర్త మధ్య ఏర్పడిన మనస్పర్థలే ఈ సంఘటనకు కారణమని భావిస్తున్నారు. పూర్తి వివరాలు ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు తెలుస్తాయని భావిస్తున్నారు.

భారతి సిమెంట్‌లో సంక్రాంతి సంబరాలు



ఫ్రీ హ్యాండ్ ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి సాధించిన రంగవల్లి

నల్లింగాయపల్లె (కమలాపురం అర్బన్): మండలపరిధిలోని నల్లింగాయపల్లెలోని భారతి సిమెంట్ ఫ్యాక్టరీలో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా శుక్రవారం రంగ వల్లీల పోటీలను నిర్వహించారు. భారతి సిమెంట్ యూనిట్ హెడ్ సాయి రమేష్ మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతి పండుగను భారతి సిమెంట్ కాలనీలో నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించామన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. చుక్కల ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతిని బి. సుప్రజ, ద్వితీయ బహుమతిని డి. అనుపమ, తృతీయ బహుమతిని బి. ఆదిలక్ష్మీ... ఫ్రీ హ్యాండ్ ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతిని సల్మా, ద్వితీయ బహుమతిని కవిత, తృతీయ బహుమతిని జ్యోతి గెలుపొందారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న సాయి రమేష్

నిలదీతలు.. నిరసనలు!

- రసాభాసగా జన్మభూమి సభలు
- సభలో బైఠాయించిన సీపీఐ నేతలు



టీడీపీ నేతలతో వాగ్వాదం చేస్తున్న సీపీఐ నాయకులు



34వ డివిజన్‌లో కార్పొరేటర్ హరూన్‌బాబు, టీడీపీ నేతల మధ్య వాగ్వాదం

కడప కార్పొరేషన్:

సమస్యలపై ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తుండటంతో జన్మభూమి– మాఊరు కార్యక్రమాలు రసాభాసగా సాగుతున్నాయి. శుక్రవారం స్థానిక 34వ డివిజన్‌లో శివలింగం బీడీ ఫ్యాక్టరీ వద్ద నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో కార్పొరేటర్ హరూన్‌బాబు మాట్లాడుతూ గత జన్మభూమిలో వచ్చిన సమస్యలను ఎంత వరకు పరిష్కరించారని ప్రశ్నించారు. ఇంతలో టీడీపీ నగర అధ్యక్షుడు జిలానీబాషా, నగర కార్యదర్శి వికాస్ హరి అయన్ను అడ్డుకొని మైక్ లాక్కున్నారు. దీంతో వారి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మైక్ లాక్కున్నందుకు నిరసనగా హరూన్‌బాబు, కో–ఆప్షన్ సభ్యురాలు టీపీ వెంకట సుబ్బమ్మ జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు ఏ అర్హతతో వారిని వేదికనెక్కించారని ప్రశ్నించారు. తర్వాత సీపీఐ నగర కార్యదర్శి ఎన్. వెంకటశివ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి జన్మభూమి కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకును ఎప్పుడు పూర్తి చేస్తారని నిలదీశారు. అధికారులు సమాధానం ఇవ్వకపోవడంతో బైఠాయించారు. సీపీఐ నాయకులు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎంత‌ఈ దౌలా, టీపీఐ ఆసిఫ్, సీపీఐ నాయకులు ఈశ్వరయ్య, గౌస్, సురేష్ పాల్గొన్నారు.

24వ డివిజన్‌లో....

కడప నగరం 24వ డివిజన్‌లోని మున్సిపల్ ఉర్దూ బాలుర హైస్కూల్‌లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడారు.

బుద్దాయపల్లెలో.. బుద్దాయపల్లెలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం జనాల్లేక వెలవెలబోయింది. వచ్చిన కొందరు కూడా రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇంటి స్థలాలు ఇవ్వలేదని అధికారులను, టీడీపీ నాయకులను ప్రశ్నించారు. వారికి వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు సీహెచ్ వినోద్‌కుమార్ అండగా నిలిచారు.



జనాలు లేకపోవడంతో జన్మభూమి వేదికపై ఆఫీసు ఫైల్ చూస్తున్న అధికారి

టీడీపీ నాయకులు దుర్గాప్రసాద్‌రావు, అమీర్‌బాబు, బాలకృష్ణయాదవ్, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు బండిబాబు, శివకేశవ పాల్గొన్నారు.

గ్రామ సేవకుల సమస్యలను పరిష్కరించాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: జిల్లాలో పని చేస్తున్న గ్రామ సేవకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధైర్యం డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామ సేవకులకు సంబంధించిన 51 మండలాల బడ్జెట్‌ను కలెక్టర్ కార్యాలయానికి పంపడంలో అధికారులు నిర్లక్ష్యం చూపడం తగదన్నారు. ఈ సమస్య వల్ల గ్రామసేవకుల వేతనాలు ప్రతినెలా సక్రమంగా అందడం లేదన్నారు. జిల్లాలోని మూడు డివిజన్ల పరిధిలోని గ్రామసేవకులను అటెండర్, వాచ్‌మెన్‌లు 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీటీయూ నాయకులు జయరాజు, లక్ష్మీదేవి, పీవీ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు దారుణం

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: దళితులపై అగ్ర వర్ణాల దుశ్చర్యలను ప్రతిఘటించాలని డీహెచ్‌పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఓబులయ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని హోచిమన్ భవన్‌లో ఆయన మాట్లాడారు. మహారాష్ట్రలో దళితుల పట్ల అగ్రవర్ణాల వారు దాడులు చేయడం సరికాదన్నారు. మహారాష్ట్రలోని పూణే చారిత్రత్మక భీమా వార్షికోత్సవంలో మతోన్మాదులు కుట్ర పన్ని దాడులు చేయడం దారుణమన్నారు. దాడులకు నిరసనగా దళితులు ఆందోళనలు చేస్తుంటే అక్కడి ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు.

అర్బన్ రెసిడెన్షియల్ క్రీడాకారులకు ప్రశంస



క్రీడాకారులకు డిక్షనరీలను అందజేస్తున్న ఎమ్మెల్సీ, జేసీ-2 తదితరులు

కడప స్పోర్ట్స్: కడప నగరం ఆకులవీధిలోని అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్ క్రీడాకారులు జిల్లా అధికారుల నుంచి ప్రశంసలు అందు నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడాపోటీల్లో రాణించిన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, జేసీ–2 శివారెడ్డి, డిప్యూటీ ఈఈ జిలానీబాషా, ఎంఈఓ పి.నారాయణ తదితరులు క్రీడాకారులను అభినందించి జ్ఞాపికగా డిక్షనరీలను అందజేశారు. కార్యక్రమంలో కోచ్ జె. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్మీ ఫాతెహా

కడప కార్పొరేషన్: రవీంద్రనగర్‌లోని హజరత్ సయ్యద్ గౌస్ సర్మద్ ఖాద్రి దర్గాలో శుక్రవారం గ్యార్మీ ఫాతెహా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, టీడీపీ నాయకులు సుభాన్‌బాషా, సంఘ సేవకులు సలావుద్దీన్, పీఠాధిపతి సయ్యద్ షా సిరాజుద్దీన్ ఖాద్రి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దర్గా ప్రతినిధి సయ్యద్ భక్తియారుద్దీన్ ఖాద్రి, జనవికాస్ సేవా సమితి అధ్యక్షుడు తాహీర్, మహమ్మద్ టిప్పు, సలీం పాల్గొన్నారు.

కడప సినిమాలు

రవి :	హలో
ప్రతాప్ :	2 కంట్రీస్
రాజా (రహత్) :	ప్రాజెక్ట్
మురళి :	ఒక్కక్షణం
సుధ :	మరణశాసనం
తాహర్ :	సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
అమీర్ :	అడ్వెంచర్
రమేష్ :	సారథి
అప్సర :	రాజుగారి గది-2
ఎస్‌ఆర్ (సాయిబాబా) :	ఎంసీఏ

ఆధ్యాత్మికం

నేడు శ్రీ వాసవాంబ వ్రతం

కడప కల్చరల్: కడప నగరానికి చెందిన శ్రీ ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య సంఘం ఇతర అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు అమ్మవారిశాలలో శ్రీ వాసవీ వ్రతం నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య యువజన సంఘం కార్యదర్శి మేడా సుదర్శన్‌శ్రేష్టి కోశాధికారి కొట్రా సంపత్‌కుమార్‌శ్రేష్టి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వ్రతంలో వాసవీ మాలధారణ చేసిన భక్తులతోపాటు 102 మంది దంపతులచే పూజలు నిర్వహిస్తామని తెలిపారు. శ్రీ వాసవీ మాలధారణ చేసిన భక్తులు ఈనెల 19న అగ్నిగుండ ప్రవేశం చేస్తారని తెలిపారు.

రిమ్స్‌లో ఎన్‌ఏబీహెచ్ సభ్యుల పరిశీలన

కడప అర్బన్: రిమ్స్ ఆవరణలో వివిధ విభాగాలను ఎన్‌ఏబీహెచ్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఆఫ్ హెల్త్) సభ్యులు డాక్టర్ ముక్తా, డాక్టర్ ఆంటోనియ శుక్రవారం పరిశీలించారు. క్యాజువాలిటీ, ఐసీ యూనిట్‌లు, ఎస్‌ఎన్‌సీయూ, కాన్పుల విభాగం, ఐపీలోని అన్ని విభాగాలు, ఓపీలోని అన్ని పరీక్షల గదులు, రేడియాలజీ, మైక్రో బయాలజీ, బయోకెమిస్ట్రీ, బ్లడ్ బ్యాంక్, ఫెథాలజీ విభాగాలను చూశారు. అక్కడ ఉన్న పరికరాలు, అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ ఆర్ఎంఓ జంగం వెంకట శివ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ స్వర్ణలత, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



వార్డుల్లో రికార్డులను పరిశీలిస్తున్న ఎన్‌ఏబీహెచ్ బృందం సభ్యులు

శాంతిభద్రతల రక్షణలో ప్రభుత్వం విఫలం

వైఎస్‌ఆర్‌సీపీ మైనార్టీ నాయకులు



మాట్లాడుతున్న వైఎస్‌ఆర్‌సీపీ మైనార్టీ నాయకులు

కడప కార్పొరేషన్: రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో టీడీపీ, బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని వైఎస్‌ఆర్‌సీపీ మైనార్టీ నాయకులు గౌస్‌లాజం, కరిముల్లా, షఫీ విమర్శించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో మౌజన్ మహ్మద్ ఫారూక్‌ను హత్య చేసిన ఘటన మరువక ముందే గురువారం తెల్లవారుజామున జాంపేటలో మరో మౌజన్ మహమ్మద్ మునీర్ ఇంటి గుమ్మం కర్టన్‌కు నిప్పుపెట్టడం వెనుక పెద్ద కుట్ర దాగిఉందని వారు ఆరోపించారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ సంకీర్ణప్రభుత్వం వైఫల్యం వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. ఫారూక్‌ను హత్య చేసిన నిందితుడు మణిరత్నం అరెస్ట్‌పై కూడా అనేక అనుమానాలున్నాయని తెలిపారు. గతంలో కూడా ఆ వ్యక్తి దేవాలయాల్లో ఇలాంటి హత్యలు చేశారని, హత్య చేయడానికి వచ్చిన వాడికి ఖురాన్‌ను, మసీదును తగలబట్టే అవసరం ఏముందని ప్రశ్నించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో మసీదులు, ముస్లిం, మైనార్టీలకు రక్షణ కరువైందని తెలిపారు. ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు అయుబ్‌ఖాన్, జిప్రుల్లా పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ స్థాపనకు కృషి చేయాలి



దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న అశోక్‌రెడ్డి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలంటూ నగరంలోని కోటిరెడ్డి సర్కిల్‌లో ఆర్‌సీపీ చేస్తున్న దీక్షలో భాగంగా శుక్రవారం 183వ రోజు భాష్యం పబ్లిక్ స్కూల్ యాజమాన్యంతో కలిసి దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. రాయలసీమలో వలసలు తగ్గాలంటే జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తేనే సాధ్యమన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బుట్టదాఖలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

'చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా

4. వెన్నెల

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

♦ కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. *4 మార్కులు*

సూచనలు:

1. అన్వయక్రమాన్ని పాటిస్తూ, క్రియా పదంతో ముగించినందుకు 1 మార్కు.
2. అన్ని పదాలకు సరైన అర్థాలు రాసినందుకు (సంధి పదాలను విడదీసి రాయాలి) 3 మార్కులు.

**1. సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణభూమిఁ గాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁ బెం
దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్**

ప్రతిపదార్థం:

సురుచిర = చాలా అందమైన
తారకా = చుక్కలనే; కుసుమ = పూల చేత
శోభి = అలంకరించిన
నభః + అంగణ భూమిన్ = ఆకాశమనే రంగస్థలం (వేదిక)పై
కాలము + అన్ = కాలమనే
గరువపు = గొప్ప;
సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు)
జతనంబున = ప్రయత్న పూర్వకంగా
దిక్పతి కోటి = దిక్పాలకుల సమూహం
ముందటన్ = ముందు (ఎదుట)
సరసముగా = చక్కగా (యుక్తంగా)
నటింపగ = నాట్యం చేయడానికి సిద్ధపడిన
నిశాసతికి = రాత్రి అనే స్త్రీకి
ఎత్తిన = నిలిపిన (పట్టిన)
క్రొత్త = కొత్తదైన; తోఁపున్ = ఎర్రని
పెన్ + తెర = పెద్ద తెర; అనన్ = అన్నట్లుగా
పశ్చిమ దిక్ + తటంబునన్ = పడమటి తీరంలోని (పడమటి దిక్కున)
సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)
నవ దీధితి = కొత్త వెలుగు
ఒప్పెన్ = ప్రకాశించింది

♦ **కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావాలను రాయండి.** *4 మార్కులు*

సూచనలు:

1. పాదభంగం లేకుండా పద్యాన్ని పూరించినందుకు (4 × ½) 2 మార్కులు.
2. సరైన భావం రాసినందుకు 2 మార్కులు మొత్తం.

1. 'దెసలను కొమ్మ లొయ్య .... సముత్సుకాకృతిన్' అనే పద్యాన్ని పూరించి, భావాన్ని రాయండి.

పద్యం:

**దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసఁగఁగ నూఁది నిక్కి రజనీశ్వరుఁ డున్నతలీలఁ బేర్చు నా
కస మను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస
త్కుసుమ చయంబు గోయుటకొకో యనఁ బ్రాఁకె
సముత్సుకాకృతిన్**

భావం: దిక్కులనే కొమ్మలతో, ప్రకాశించే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం. తన పొడవైన చేతులతో ఆ పూవులను అందుకునేందుకా అన్నట్లు చంద్రుడు మిక్కిలి ఉత్సాహంతో విజృంభించాడని ఎర్రన వర్ణించాడు.

సామర్థ్యం : 2. వ్యక్తీకరణ (స్వీయ రచన)

♦ లఘు సమాధాన ప్రశ్నలు. *2 మార్కులు*

1. వెన్నెల పాఠ్యాంశాన్ని రచించిన కవి గురించి రాయండి.
కవి: ఎర్రా ప్రెగ్గడ (ఎర్రన) **కాలం:** 14వ శతాబ్దం
రచనలు: భారతంలో అరణ్య పర్వ శేషం, హరివంశం, నృసింహపురాణం,రామాయణం మొదలైనవి.
బిరుదులు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
శైలి: ఎర్రన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తరువాతి కాలంలోని కవుల వర్ణనకు ఎర్రన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.
ఇతర విషయాలు: కవిత్రయంలో మూడవవాడు ఎర్రన. ఈయన గురువు శంకరస్వామి. తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఎర్రన అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.

2. వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని రాయండి.
హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత రుతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని ఎర్రన వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు ఇంకా ఉష్ణ తాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. ఆ తర్వాత ప్రకృతిలో వచ్చిన మార్పులను వర్ణించడమే ఈ పాఠ్యాంశ నేపథ్యం.

3. కావ్య ప్రక్రియను గురించి రాయండి.
ఎర్రన రచించిన 'వెన్నెల' పాఠ్యాంశం కావ్య ప్రక్రియకు చెందింది. ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కావ్య ప్రక్రియ ఒకటి. ఇందులో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. కావ్యాల్లో శృంగార, భక్తి, వీర రసాలకు, కథాకథనానికి ప్రాధాన్యం ఉంటుంది. నృసింహ పురాణం, హరివంశం మొదలైనవి ఎర్రన కావ్యాలు.

4. వెన్నెలను వర్ణించడానికి కవి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో తెల్పండి.
కవిత్రయంలో మూడవ వాడు ఎర్రన. ఈయన తన నృసింహపురాణంలో వెన్నెలను ఎంతో రమణీయంగా వర్ణించాడు. వెన్నెల తెల్లగా ఉంటుంది. కాబట్టి ధవళ వర్ణాన్ని సూచించే పాలసముద్రం, ప్రకాశిస్తున్న చంద్ర బింబం, సరస్సులో విచ్చుకున్న కలువపూలు, చంద్ర కాంత శిలలు, అందమైన స్త్రీల చిరునవ్వుల కాంతి అనే అంశాలను ఎన్నుకొని కవి వెన్నెలను వర్ణించాడు.

5. 'కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె' ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.
సాయం సంధ్యా సమయంలో ఆకాశంలో దట్టంగా వ్యాపించిన చీకటిని వర్ణిస్తున్న సందర్భంలో కవి ఎర్రన పలికిన మాటలివి. అధికమైన చీకటి కారణంగా కంటికి ఏమీ కనిపించడం లేదు. ఇది ఎట్లా ఉందంటే దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానిలో ఒకటి కలిసిపోయి, బాగా కాటుక నింపిన భరిణె (కరవటంబు) లాగా విశ్వమంతా నల్లగా ఉందని కవి పేర్కొన్నాడు. కవి ఊహ నిజంగా అద్భుతం.

♦ **మరికొన్ని మాదిరి ప్రశ్నలు**

6. పున్నమి నాటి చంద్రబింబాన్ని చూస్తే చంద్రుడిలో ఏమేమి ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందుతారు?
7. పౌర్ణమి నాటి కలువలను చూస్తుంటే మీకు కలిగే ఆనందం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.
8. వెన్నెలను చూసిన కలువలు ఎలా ప్రతిస్పందించాయో మీ పాఠం ఆధారంగా రాయండి.
9. చంద్రుడు తన వెన్నెలతో ప్రపంచానికి ఆహ్లాదాన్ని ఎలా కలిగించాడని ఎర్రన వర్ణించాడు?

♦ **మాదిరి వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. 5 మార్కులు**

1. వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)



2. వెన్నెల విస్తరించిన విధానాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
3. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

సామర్థ్యం : 3. భాషాంశాలు (పద జాలం)

♦ **కింది పదాలను సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1. స్మిత కాంతి = చిరునవ్వుల వెలుగు
   ఇంటికి వచ్చిన అతిథులను స్మితకాంతితో పలకరించాలి.
2. దివి = ఆకాశం
   సూర్యచంద్రులు దివిలో ప్రయాణిస్తారు.
3. మిక్కుటం = ఎక్కువ
   పెద్దనోట్ల రద్దు కారణంగా పేద ప్రజలు మిక్కుటంగా బాధలు పడ్డారు.
4. రజనీకర బింబం = చంద్ర బింబం
   పౌర్ణమి నాటి రజనీకరబింబం ఎంతో ఆనందాన్నిస్తుంది.

నానార్థాలు

1. వెల్లి = ప్రవాహం, పరంపర, పాలవెల్లి
2. కుండలి = పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు = ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు

పర్యాయ పదాలు

1. చాడ్పు = విధం, భంగి, రీతి, తీరు
2. వెల్లి = ప్రవాహం, వెల్లువ
3. కైరవం = కలువ, కల్హారం, కుముదం, ఇందీవరం
4. కౌముది = వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
5. చంద్రుడు = ఇందుడు, శశాంకుడు, నిశాకరుడు
6. తమస్సు/తమం= చీకటి, ఆంధ్యం, అంధకారం, ఇరులు

ప్రకృతులు-వికృతులు

1. సంధ్య – సంజ; 2. దిశ – దెస
3. ధర్మము – దమ్మము 4. రాత్రి – రాతిరి
5. నిశ – నిసి 6. గౌరవము – గారవము
7. యత్నము–జతనము 8. చంద్రుడు–చందురుడు

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి**

1. రజనీశ్వరుడు = రజని + ఈశ్వరుడు –సవర్ణదీర్ఘ సంధి
2. చంద్రికాంబోధి = చంద్రిక + అంబోధి –సవర్ణదీర్ఘ సంధి
3. సముత్సుకాకృతిన్ = సముత్సుక + ఆకృతిన్ –సవర్ణదీర్ఘ సంధి
4. దివసేంద్రుడు = దివస + ఇంద్రుడు –గుణ సంధి
5. కాంతోపలంబులు = కాంత + ఉపలంబులు –గుణ సంధి
6. తలమెక్కి = తలము + ఎక్కి –ఉత్వ సంధి
7. చంద్రుడుదయించె = చంద్రుడు + ఉదయించె –ఉత్వ సంధి
8. ఖండమమరె = ఖండము + అమరె –ఉత్వ సంధి
9. దీర్ఘములైన = దీర్ఘములు + ఐన –ఉత్వ సంధి
10. ధీరంబైన = దీరంబు + ఐన –ఉత్వ సంధి
11. అత్యంత = అతి + అంత –యణాదేశ సంధి
12. వంటాముదము = వంట +ఆముదము –అత్వ సంధి
13. ఏమనిరి = ఏమి + అనిరి –ఇత్వ సంధి
14. అవ్విధంబున = ఆ + విధంబున –త్రిక సంధి
15. చనదొరు = చనదు + ఒరు –ఉత్వ సంధి

♦ **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను పేర్కొనండి.**

1. నలుదెసలు = నాలుగు సంఖ్య గల దెసలు –ద్విగు సమాసము
2. సూర్యచంద్రులు= సూర్యుడునూ, చంద్రుడునూ –ద్వంద్వ సమాసము

♦ **కింది పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీట నిట్టలముగ నిట్టవొడిచె.
– ఇందులో రూపకాలంకారం ఉంది.
ఇక్కడ వెన్నెల (చంద్రిక) అనే సముద్రము (అంబుధి) నుంచి చంద్రుడు (అభినుత + ఇందు) నిండుగా (నిట్టలముగా) ఆవిర్భవించాడు (నిట్టవొడిచె) అని చెప్పడం జరిగింది. ఉపమేయమైన వెన్నెలకు ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

పద్యాలు – లక్షణాలు

♦ **తేటగీతి:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, మరలా రెండు సూర్య గణాలు వస్తాయి. (సూర్యుడొక్కరుండు, సురరాజులిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి)
3. ప్రతిపాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.

♦ **ఆటవెలది:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ఒకటి, మూడు పాదాల్లో వరసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు ఉంటాయి.
3. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్యగణాలే ఉంటాయి. (ఇన గణ త్రయంబు, ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది)
4. ప్రతి పాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది. యతి లేని చోట ప్రాస యతి ఉంటుంది.
5. ప్రాస నియమం ఉండదు.

'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను'


మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



పోటీ పరీక్షల ప్రత్యేకం
వరల్డ్ హిస్టరీ

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో 'అక్షరాజ్య కూటమి'లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా' తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన 'కెమాల్' అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషి

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. 'చైనా జాతి పిత' అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మానుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. 'నల్లచేయి' అనే గుర్తు ఉన్న 'నరోరా ఒబ్రానా సంస్థ' ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. 'మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది' అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు 'ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్'ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే 'కంకార్డేట్' అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ ఫయిస్
4) పోప్ 5వ ఫయిస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. 'యుద్ధం ప్రష్యన్‌ల జాతీయ పరిశ్రమ' అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో 'షింటో' ప్రాచీన మతం. 'షింటో' అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్థ దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. 'ఆసియా ఆసియావాసులకే' అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చీవారు

23. నెపోలియన్ బోనాపార్టే 'భూఖండ విధానం' ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్‌ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. 'బ్లడ్ అండ్ ఐరన్' పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. 'స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది' అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన 'రహస్య పోలీస్ దళం' ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. 'ప్రాచ్య విజ్ఞాన కోశం' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంఫ్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. 'కార్బోనరీ' అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. 'టర్కీ టర్కులకే' అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహి ఒక్యార్
4) జెనిటో జౌరజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. 'ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ' అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో 'బాక్సర్ తిరుగుబాటు' ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. 'మెయిజీ' అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా 'ప్రజా రిపబ్లిక్' ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. 'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను' అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. 'ఐరోపా జబ్బు మనిషి' అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. 'బ్యాటిల్ ఆఫ్ నేషన్స్' అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. 'పొడెస్టాస్ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం

57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	

నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.


గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫేడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి



పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురుగా కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!




పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి






RP-Sanjiv Goenka Group
spencer's
Sankranti
Sambaralu
Great deals. Extra savings.
Bigger celebrations!
₹25/kg
(కనిష్ఠ బిల్లు విలువ ₹499 పైన)
స్పెన్సర్స్ ట్రస్టెడ్ వాల్యూ వంచదార లూజ్
Market Price ₹45/kg
(Maximum 2kg/bill. Valid till 7th Jan '18)
₹399
MPP ₹999
(కనిష్ఠ బిల్లు విలువ ₹999 పైన)
డైన్‌స్మార్ట్ స్టైల్‌అన్ డిన్నర్ సెట్ (24 units)
₹5
Market Price ₹10/kg
టోమాటో కంట్రీ
₹73
Market Price ₹84/kg
రెగ్యులర్ గుండు తెల్ల మినవప్పు లూజ్
₹989
MRP ₹1300
గుంటూరు బిపిటి బియ్యం స్టాండర్డ్ 25kg
₹1249
MRP ₹1500
కర్నూలు సోనా ప్రీమియం బియ్యం 25kg
₹299
MRP ₹452
దావత్ రోజానా బాసుమతి బియ్యం 5kg
₹189 + 1kg ఆశీర్వాద్ ఉప్పు @₹1
MRP ₹230
ఆశీర్వాద్ గుండు గోధుమపిండి 5kg
₹84 + పొందండి ₹30 విలువకలిగిన 100g ఆశీర్వాద్ వసువు ఉచితంగా*
(3 కొనుగోలుపై)
MRP ₹109
ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ నూనె పౌచ్ 1L
₹455 + ఆశీర్వాద్ వసువు + కారం+ ధనియాల పొడి 200g ఒక్కొక్కటి ₹142 విలువైనవి ఉచితయా*
MRP ₹550
ఫ్రీడమ్ సన్‌ఫవర్ నూనె జార్ 5L
₹82+ పొందండి ₹30 విలువకలిగిన 100g ఆశీర్వాద్ వసువు ఉచితంగా*
(3 కొనుగోలుపై)
MRP ₹106
ఫ్రీడమ్ రైస్ బ్రాన్ నూనె 1L
25% తగ్గింపు
(2 వస్తువుల కొనుగోలుపై)
చింతపండు శ్రేణి
కొనండి ఏవైనా 4 పొందండి 1 ఉచితం*
MRP ₹15-100
(ఎంపిక చేయబడిన శ్రేణిలో)
బిస్కట్లు 72-400g
20% తగ్గింపు
(3 వస్తువుల కొనుగోలుపై)
MRP ₹35
(ఎంపిక చేయబడిన శ్రేణిలో)
లేస్ చిప్స్ 58-100g
పొందండి 70g విలువగల 1 మాగీ మసాలా నూడిల్స్ ఉచితంగా*
MRP ₹65
మాగీ 2– మినిట్ నూడిల్స్ మసాలా 420g
ఆదా ₹25
MRP ₹290
సన్‌రైజ్ కాఫీ పౌచ్ 200g
2Bme
FLAT 60% OFF* ON SELECT APPAREL
NOW IN STORES
25% తగ్గింపు
MRP ₹135-399
(ఎంపిక చేయబడిన శ్రేణిలో)
స్కిన్ క్రీమ్/బాడీ లోషన్స్ 100-400ml
ఆదా ₹150
MRP ₹400-500
(ఎంపిక చేయబడిన శ్రేణిలో)
షాంపూ 640-675ml
ఆదా ₹130
MRP ₹499/449
ఏరియల్ ఫ్రంట్ లోడ్ / టాప్ లోడ్ డిటర్జంట్ పౌడర్ 2kg
₹99
MRP ₹199
ఎఎఫ్ ప్లెయిన్ ఫ్లీస్ రగ్గు సింగిల్ 360g
₹1599
MRP ₹3395
ప్రెస్టీజ్ 3 జార్ మిక్సర్ గ్రైండర్ 500W
CIN. U51229WB2000PLC154278
Pay here with MobiKwik Save 10%
Up to ₹100 Paytm Cashback
GET 15% CASHBACK* PhonePe
GET* 10% CASHBACK* airtel Payments Bank
*T&C apply. MRP inclusive of all taxes. Images shown here are for representation only, actual product may differ in appearance. Spencer's reserves the right to withdraw, change or modify the T&C as well as offers/prices without any prior notice. Offer valid till stock lasts. Spencer's reserves the right on process of passing offer in the invoices. All the offers communicated will be offered as value discounts in the customers invoice. Staples, fruits & vegetable offers valid till 7th Jan '18.
Offers valid at select stores of Kadapa.
Follow us on
Customer Care No.
1800 266 0134
www.spencersretail.com

జన ఉత్సాహం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే
బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మెండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

Praja Sankalpa Yaatra

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..



చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

రైతు బిడ్డగా..



తలపాగా ఇలా చుట్టాలి..



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నవరత్నాలు తెస్తా : అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..